


AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక




సంపుటి : 03 సంచిక : 110 చీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, శుక్రవారం 30-05-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## ధాన్యం రవాణాకు వాహనాలు అందుబాటులో ఉంచాలి




- ధాన్యం రవాణా కోసం సమస్యలు తలెత్తకుండా రవాణా, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పని చేసి అవసరమైన వాహనాలు అందుబాటులో ఉంచాలని పౌరసరఫరాల శాఖమంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆదేశించారు.
- రైస్ మిల్లర్లు సహకరించని పక్షంలో ఇంటర్మీడియట్ గోదాములకు తరలించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మిగతా 2లో

ప్రస్తుతం కడప మహానాడు కార్యక్రమంలో బిజీ షెడ్యూల్ లో ఉన్న మంత్రి లోకేష్ హైదరాబాద్ లోని ఎన్టీఆర్ ఘాట్ వద్దకు వెళ్లలేక పోవడంతో ఈ ట్వీట్ చేసినట్లు తెలుస్తుంది.

కాగా లోకేష్ తన ట్వీట్‌లో "తెలుగువారి ఆత్మగౌరవం విశ్వవిఖ్యాత నట సార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు.

ఒక సామాన్య వ్యక్తిగా ప్రారంభం అయిన ఆయన ప్రయాణం ఒక మహాశక్తిగా మారింది.

సినీ నటుడిగా ఉన్నప్పుడు ప్రజలు కష్టాల్లో ఉంటే జోలె పట్టి ఆదర్శంగా నిలిచారు.

ప్రజా నాయకుడిగా పేద ప్రజల ఆకలి తీర్చి సంక్షేమాన్ని దేశానికి పరిచయం చేశారు

సమాజమే దేవాలయం- ప్రజలే దేవుళ్ళు అనే నినాదాన్ని నిత్య శ్వాసగా చేసుకొని ప్రజల గుండెల్లో దేవుడిగా నిలిచారు.

### ఎన్టీఆర్ ఒక మహాశక్తి.. ఆయన ప్రతిఅడుగు

# నేటి తరానికి స్ఫూర్తి

**"మంత్రి రోజా నాకు చీర, గాజులు పంపిస్తానంది!"**

**ఆరు శాసనాలను నారా లోకేష్ ప్రవేశపెడతారని ప్రకటించారు.**

టీడీపీ సృష్టికర్త, మాజీ సీఎం నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా మంత్రి నారా లోకేష్ ఆసక్తికరమైన ట్వీట్ చేశారు. ప్రస్తుతం కడప మహానాడు కార్యక్రమంలో బిజీ షెడ్యూల్ లో ఉన్న మంత్రి లోకేష్ హైదరాబాద్ లోని ఎన్టీఆర్ ఘాట్ వద్దకు వెళ్లలేక పోవడంతో ఈ ట్వీట్ చేసినట్లు తెలుస్తుంది.కాగా లోకేష్ తన ట్వీట్‌లో మిగతా 2లో




## నర్సింహబస్తీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా




- హైదరాబాద్‌లోని నల్లకుంట డివిజన్ నర్సింహ బస్తీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు.
- డివిజన్ కార్పొరేటర్ వై.అమృతతో కలిసి నర్సింహ బస్తీలో రూ.5లక్షలతో మంచి నీటి పైప్‌లైన్ ఏర్పాటు, రూ.35లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను బుధవారం ప్రారంభించారు.

# అలా జరిగితే.. కెనడాకు గోల్డెన్ డోమ్ ఫ్రీ



భవిష్యత్తులో అమెరికా గగనతలంలోకి ఏ క్షిపణీ ప్రవేశించకుండా, ఏ అణ్వాయుధమూ సమీపించకుండా 'గోల్డెన్ డోమ్ ' అనే అత్యంత ఆధునిక రక్షణ వ్యవస్థ నిర్మించేందుకు అగ్రరాజ్యం సిద్ధమైన సంగతి తెలిసిందే.

వాషింగ్టన్: భవిష్యత్తులో అమెరికా గగనతలంలోకి ఏ క్షిపణీ ప్రవేశించకుండా, ఏ అణ్వాయుధమూ సమీపించకుండా 'గోల్డెన్ డోమ్ ' అనే అత్యంత ఆధునిక రక్షణ వ్యవస్థ నిర్మించేందుకు అగ్రరాజ్యం సిద్ధమైన సంగతి తెలిసిందే.ప్రాజెక్టులో మిగతా 2లో

# రష్యాను కట్టడి చేయండి..

క్షిపణులు, డ్రోన్లతో ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడులు కొనసాగుతున్నాయి.

మూడు రోజుల్లో 900లకు పైగా రష్యా డ్రోన్ల దాడి జరిగినట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ అన్నారు.

క్షిపణులు, డ్రోన్లతో ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడులు కొనసాగుతున్నాయి. మూడు రోజుల్లో 900లకు పైగా రష్యా డ్రోన్ల దాడి జరిగినట్లు మిగతా 2లో



## 'మనం ఆటవిక రాజ్యంలో ఉన్నామా?'




- తెనాలి పట్టణంలో ముగ్గురు దళిత, మైనారిటీ యువకులపై పోలీసులు థర్డ్ ప్రయోగించడంపై వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.
- మన ఏమైనా ఆటవిక రాజ్యంలో ఉన్నామా? అని కూటమి ప్రభుత్వ తీరుపై ధ్వజమెత్తారు ఆదిమూలపు.
- 'దళిత యువకులపై పోలీసులు పాశవిక చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నా.

ప్రకాశం జిల్లా: తెనాలి పట్టణంలో ముగ్గురు దళిత, మైనారిటీ యువకులపై మిగతా 2లో

### శిశుపాలుడిలా తప్పులు.. చంద్రబాబుకు లోకేష్

## వెన్నుపోటు పొడవడం, పార్టీని లాక్కోవడం ఖాయం

**అంతులేని పాపాలను మూట కట్టుకుంటున్నారు.**

పల్నాడులో జంట హత్యల్లో అన్యాయంగా పిన్నెల్లి సోదరులను ఇరికించారు.

ఇలాంటి పాపాలు మూటకట్టుకుని ఏం సాధిస్తారంటూ' చంద్రబాబును మాజీ మంత్రి పేర్ని నాని ప్రశ్నించారు.

శిశుపాలుడిలా పాపాలు చేస్తూ పోతున్న చంద్రబాబుకు లోకేష్ వెన్నుపోటు పొడవడం.. పార్టీని, సీఎం కుర్చీని లాక్కోవడం ఖాయమంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.



తాడేపల్లి: పల్నాడులో జంట హత్యల్లో అన్యాయంగా పిన్నెల్లి సోదరులను ఇరికించారు. ఇలాంటి పాపాలు మూటకట్టుకుని ఏం సాధిస్తారంటూ' చంద్రబాబును మాజీ మంత్రి పేర్ని నాని ప్రశ్నించారు. శిశుపాలుడిలా పాపాలు చేస్తూ పోతున్న చంద్రబాబుకు మిగతా 2లో

## ప్రపంచ ప్రామాణికంగా భారత స్టాండర్డ్స్

**ఢిల్లీలో బీఐఎస్ పాలక మండలి సమావేశం**

భారతీయ ప్రమాణాలు ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందుతున్నాయని హర్షం

భారతదేశంలో అమలవుతున్న ప్రమాణాలు ఇప్పుడు అంతర్జాతీయంగా ప్రామాణికంగా నిలుస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు.

దేశంలో నాణ్యత పరిరక్షణ, వినియోగదారుల హక్కుల పరిరక్షణలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) కీలక పాత్ర పోషిస్తోందని ఆయన కొనియాడారు.



భారతదేశంలో అమలవుతున్న ప్రమాణాలు ఇప్పుడు అంతర్జాతీయంగా ప్రామాణికంగా నిలుస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. దేశంలో నాణ్యత పరిరక్షణ, వినియోగదారుల హక్కుల పరిరక్షణలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) కీలక పాత్ర మిగతా 2లో

## నా మనస్సు మొత్తం మహానాడులో ఉంది



- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కడప జిల్లాలో టీడీపీ మహానాడు కార్యక్రమం భారీ ఎత్తున జరుగుతుంది.
- ఈ కార్యక్రమానికి మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ కార్యకర్తలు, నేతలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, సీఎం ఇతర స్థాయి కార్యకర్తలు హాజరయ్యారు
- ఇటువంటి ప్రతిష్ఠాత్మక సమావేశంలో అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు , డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు ఎక్కడ కనిపించలేదు. మిగతా 2లో

కరుడుగట్టిన నేరస్తులతో రాజకీయాలు చేస్తున్నామని సీఎం చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు.

మహానాడు వేదిక నుంచి ఆయన కార్యకర్తలను ఉద్దేశించి ప్రసగించారు.

గుండెపోటుతో వివేకా చనిపోయారంటూ ప్రచారం చేశారని.. అందరిలా తాను కూడా నమ్మానని అన్నారు.

అలాగే వారి ఆస్థాన పత్రిక కూడా అలానే వార్తను ఇచ్చిందని కామెంట్ చేశారు.

సంతనూతపాడులో వీరయ్యచౌదరి, పల్నాడులో జంట హత్యలు జరిగితే తనకు అనుమానం వచ్చిందని అన్నారు.

నా తెలుగు కుటుంబం.. ఆరు శాసనాలు.. ఇది భవిష్యత్తుకు గేమ్‌చేంజర్ అని చంద్రబాబు నాయుడు అన్నారు.

నేరస్తులు ఖబడ్దార్.. నా వద్ద మీ ఆటలు సాగనివ్వనంటూ మాస్ వార్నింగ్ ఇచ్చారు

### చరిత్రలో స్థానం కాదు.. చరిత్రనే సృష్టించిన

# నాయకుడు ఎన్టీఆర్

**చరిత్ర సృష్టించిన చిరస్మరణీయుడు ఎన్టీఆర్**

**వివేకానంద రెడ్డి హత్య కేసులో నాలాంటి నాయకుడినే మోసం చేయగలిగారు**

**ఎన్నికల బిజీలో ఉండి తాను కూడా ఆలోచించ లేదు**

**ఇప్పుడు నేను ఎవరినీ నమ్మడం లేదు**

**మళ్లీ అసలు విషయం సాయంత్రానికి తెలిసిందన్నారు.**

వివేకానంద రెడ్డి హత్య కేసులో నాలాంటి నాయకుడినే మోసం చేయగలిగారని అన్నారు. గుండెపోటుతో వివేకా చనిపోయారంటూ ప్రచారం చేశారని.. అందరిలా తాను కూడా నమ్మానని అన్నారు. అలాగే వారి ఆస్థాన పత్రిక కూడా అలానే వార్తను ఇచ్చిందని కామెంట్ చేశారు. ఎన్నికల బిజీలో ఉండి తాను కూడా ఆలోచించ లేదని.. మళ్లీ అసలు విషయం సాయంత్రానికి తెలిసిందన్నారు. వివేకాను గొడ్డలితో చంపారని.. రెండో రోజున వారి పత్రికలోనే నారాసుర రక్త చరిత్ర అంటూ రాసుకొచ్చారని ఫైర్ అయ్యారు.



అమరావతి: కరుడుగట్టిన నేరస్తులతో రాజకీయాలు చేస్తున్నామని సీఎం చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. మహానాడు వేదిక నుంచి ఆయన రెండోరోజు కార్యకర్తలను ఉద్దేశించి ప్రసగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మిగతా 2లో

### మీకు నచ్చిన బుక్‌లో రాసుకోండి,

# రిటర్న్ గిఫ్ట్ ఇస్తాం

రాసిపెట్టుకోండి.. రిటర్న్ గిఫ్ట్‌లు ఇద్దాం

వైసీపీ నేతలపై కక్ష సాధింపు చర్యలు జరుగుతున్నాయని కూటమి నేతల కనుసన్నల్లో కొందరు అధికారులు పనిచేస్తున్నారని మాజీ సీఎం జగన్ అన్నారు.

వారికి రిటర్న్ గిఫ్ట్ తప్పకుండా ఇస్తామని వార్నింగ్ ఇచ్చారు.

స్థానిక సంస్థల ప్రతినిధుల భేటీలో జగన్ మాట్లాడారు.

ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోందని అన్నారు.



గుంటూరు:వైసీపీ నేతలపై కక్ష సాధింపు చర్యలు జరుగుతున్నాయని కూటమి నేతల కనుసన్నల్లో కొందరు అధికారులు పనిచేస్తున్నారని మాజీ సీఎం జగన్ అన్నారు.వారికి రిటర్న్ గిఫ్ట్ తప్పకుండా ఇస్తామని వార్నింగ్ ఇచ్చారు.

# అలా జరిగితే.. కెనడాకు గోల్డెన్ డోమ్ ఫ్రీ



చేరేందుకు పొరుగు దేశమైన కెనడా కూడా ఆసక్తి కనబర్చింది. దీనిపై తాజాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందిస్తూ.. మరోసారి విలీన డిమాండ్‌ను లేవనెత్తారు. తమ దేశంలో 51వ రాష్ట్రంగా కెనడా చేరితే.. గోల్డెన్ డోమ్‌ను ఉచితంగా పొందొచ్చని వ్యాఖ్యానించారు. లేదంటే 61 బిలియన్ డాలర్లు చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. కెనడాపై మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికాలో కెనడా విలీన ఆఫర్‌ను ప్రకటించారు. తమ దేశంలో 51వ రాష్ట్రంగా కెనడా చేరితే.. గోల్డెన్ డోమ్‌ను ఉచితంగా పొందవచ్చు అని అన్నారు. దీంతో, ఆయన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.అమెరికా రక్షణ కోసం అత్యంత ఆధునిక రక్షణ వ్యవస్థ నిర్మించేందుకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సిద్ధమయ్యారు. భవిష్యత్తులో అమెరికా గగనతలంలోకి ఏ క్షిపణీ ప్రవేశించకుండా, ఏ అణ్వాయుధమూ సమీపించకుండా 'గోల్డెన్ డోమ్ అనే అత్యంత ఆధునిక రక్షణ వ్యవస్థ నిర్మించేందుకు ప్లాన్ చేస్తున్నారు. అయితే, ఈ ప్రాజెక్టులో చేరేందుకు అమెరికా పొరుగు దేశమైన కెనడా కూడా ఆసక్తి కనబర్చింది.ఈ నేపథ్యంలో కెనడా విషయమై డొనాల్డ్ ట్రంప్ స్పందిస్తూ.. మరోసారి విలీన డిమాండ్‌ను లేవనెత్తారు. తమ దేశంలో 51వ రాష్ట్రంగా కెనడా చేరితే.. గోల్డెన్ డోమ్‌ను ఉచితంగా పొందొచ్చని వ్యాఖ్యానించారు. లేదంటే 61 బిలియన్ డాలర్లు చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కెనడా ఈ ఆఫర్‌ను పరిశీలించుకోవచ్చు అంటూ సలహా ఇచ్చారు. ఇక, ?ట్రంప్ వ్యాఖ్యలపై ఇప్పటి వరకు కెనడా నుంచి ఎలాంటి ప్రతి స్పందనా రాలేదు.

గోల్డెన్ డోమ్ ఇలా..

అమెరికా అత్యాధునిక గగనతల రక్షణ కవచం గోల్డెన్ డోమ్‌పై డొనాల్డ్ ట్రంప్ ఈ ప్లాన్‌ను ప్రకటించారు. ఈ ప్రాజెక్టుకు విలువ 175 బిలియన్ డాలర్లు ఉంటుందని అంచనా. ఇది అమెరికాను బాలిస్టిక్, క్రూజ్ క్షిపణుల దాడుల నుంచి రక్షిస్తుంది. గోల్డెన్ డోమ్ వ్యవస్థ భూమి, అంతరిక్షం నుంచి అమెరికా గగనతలంపై ఓ కన్నేసి ఉంచి రక్షణ కల్పిస్తుంది. తమ దేశం వైపు వచ్చే క్షిపణులు, ఇతర ముప్పులను ముందుగానే పసిగడుతుంది. చాలావరకు అవి టేకాఫ్ అవ్వక ముందే లేదా.. మార్గమధ్యలోనే వాటిని ధ్వంసం చేసే సత్తా వీటికి ఉండనుంది. ఈ వ్యవస్థలో అంతరిక్షం నుంచి ప్రయోగించే ఇంటర్‌సెప్టర్ల నెట్‌వర్కే అత్యంత కీలకమైంది. వీటిల్లో లేజర్ ఆయుధాలు కూడా ఉండే అవకాశం ఉంది. ఇది ఒకరకంగా రోనాల్డ్ రీగన్ ప్రతిపాదించిన స్టార్‌వార్స్ వ్యవస్థను తలపిస్తోంది.అమెరికా విశాలమైన దేశం కావడంతో.. అన్ని నగరాలు గోల్డెన్ డోమ్ కింద కవర్ అవ్వాలంటే.. అంతరిక్షంలో ఇంటర్‌సెప్టర్లతో ఓ నెట్‌వర్క్‌నే సృష్టించాల్సి ఉంటుందని బ్రూకింగ్స్ ఇన్‌స్టిట్యూట్‌లో ఫారెన్ పాలసీ ప్రోగ్రామ్ పరిశోధన విభాగం డైరెక్టర్ మిషెల్ ఓ హన్‌లోన్ అభిప్రాయపడ్డారు. లేజర్లను అంతరిక్షంలోకి పంపడం అంత తేలిక కాదని.. అందుకోసం భారీగా ఇంధనం, అద్దాలు ఇతర సామగ్రిని పెద్ద మొత్తంలో రోదసీలోకి చేర్చాల్సి ఉంటుందన్నారు. ఇది చైనా, రష్యా, ఇరాన్, ఉత్తర కొరియా నుంచి వచ్చే ముప్పులను ఎదుర్కోవడం కోసమే దీనిని సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే చైనా, రష్యా ఈ ప్రాజెక్టును తీవ్రంగా వ్యతిరేకించాయి. ఇవి తీవ్రస్థాయిలో అస్థిరతలను సృష్టిస్తాయని.. అంతరిక్షాన్ని యుద్ధ క్షేత్రంగా మార్చేస్తుందని ఆయా దేశాలు ఆరోపించాయి.

# రష్యాను కట్టడి చేయండి..

ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ అన్నారు. తమ దేశంపై రష్యా దాడులు కొనసాగుతున్నాయని ఆరోపించిన జెలెన్ స్కీ.. ఇస్తాంబుల్‌లో శాంతి చర్చలు జరిపినా దాడులు ఆగడం లేదంటూ మండిపడ్డారు. రష్యాను కట్టడి చేయాలని.. అమెరికా, యూరప్‌లు కఠిన ఆంక్షలు విధించాలంటూ ఆయన విజ్ఞప్తి చేశారు.కాగా, ఉక్రెయిన్‌పై శనివారం రాత్రి నుంచి మొదలుకుని సోమవారం ఉదయం దాకా రష్యా భారీ వైమానికి దాడులకు పాల్పడింది. యుద్ధం మొదలైన ఈ మూడేళ్లలో అతి పెద్ద వైమానిక దాడులు ఇవే! ఈ పరిణామంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇష్టమొచ్చినట్టు మనుషులను చంపుకుంటూ పోతూ పిచ్చిగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు.ఉక్రెయిన్ మొత్తాన్ని స్వాధీనం చేసుకోవాలని పుతిన్ చూస్తే అది అంతిమంగా రష్యా పతనానికి దారితీస్తుందని హెచ్చరించారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీపైనా ట్రంప్ విమర్శలు గుప్పించారు. "ఆయన తన దేశానికి మేలు చేసేలా మాట్లాడటం లేదు. ఆయన నోటి నుంచి వచ్చే ప్రతి మాటా సమస్యలను సృష్టిస్తోంది. నాకది నచ్చడం లేదు. జెలెన్‌స్కీ మాట్లాడకపోవడమే మంచిది"అని తన ట్రూత్ సోషల్‌లో పేర్కొన్నారు.

# 'మనం ఆటవిక రాజ్యంలో ఉన్నామా?'

పోలీసులు థర్డ్ ప్రయోగించడంపై వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మన ఏమైనా ఆటవిక రాజ్యంలో ఉన్నామా? అని కూటమి ప్రభుత్వ తీరుపై ధ్వజమెత్తారు ఆదిమూలపు.ఈ మేరకు మాట్లాడిన ఆదిమూలపు సురేష్.. 'దళిత యువకులపై పోలీసులు పాశవిక చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నా. రెడ్ బుక్ ర్యాజ్యాగం శ్రుతిమించి అమలు చేస్తున్నారు. నడిరోడ్డు పై కర్రలు విరిగే దాకా పోలీసులు కొట్టడం చూస్తుంటే ఆటవిక రాజ్యంలో ఉన్నామా అనిపిస్తోంది. ఆత్మగౌరవం దెబ్బతినేలా, సభ్య సమాజం తలదుంచుకునేలా పోలీసులు తీరు ఉంది. తెనాలి ఘటనపై హోంమంత్రి బాధ్యత వహించాలి. తక్షణమే సదరు పోలీసులపై చర్యలు తీసుకోవాలి. ఈ ఘటనపై జాతీయ ఎస్సీ కమిషన్ ను, మానవ హక్కుల కమిషన్ ను ఆశ్రయిస్తాం. కూటమి ప్రభుత్వంలో దళిత బడుగు బలహీన వర్గాలకు రక్షణ లేదు. పోలీస్ స్టేషన్ లు ఒక వర్గానికి, ఒక పార్టీకి కొమ్ముకాస్తున్నాయి' అని మండిపడ్డారు ఆదిమూలపు సురేష్.కాగా, ముగ్గురు దళిత, మైనారిటీ యువకులను రోడ్డుపై కూర్చోబెట్టి.. ఇద్దరు పోలీసు అధికారులు లాఠీలతో విచక్షణారహితంగా కొట్టిన ఘటన మంత్రి నాదెండ్ల మనోహర్ ఇలాకా గుంటూరు జిల్లా తెనాలిలో జరిగింది. యువకుల అరికాళ్లపై పోలీసులు కర్కశంగా లాఠీలతో చితకబాదారు.

# నా మనస్సు మొత్తం మహానాడులో ఉంది

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కడప జిల్లాలో టీడీపీ మహానాడు కార్యక్రమం భారీ ఎత్తున జరుగుతుంది. ఈ కార్యక్రమానికి మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ కార్యకర్తలు, నేతలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, సీఎం ఇతర స్థాయి కార్యకర్తలు హాజరయ్యారు.అయితే ఇటువంటి ప్రతిష్ఠాత్మక సమావేశంలో అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు , డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు ఎక్కడ కనిపించలేదు. అయితే అంతా వారు ఎందుకు మహానాడుకు హాజరు కాలేదని చర్చించుకుంటున్నారు. ఈ క్రమంలోనే రఘురామకృష్ణంరాజు మీడియా ముందుకు వచ్చి క్లారిటీ ఇచ్చారు. తాము టీడీపీ పార్టీలో ఉన్నప్పటికీ.. ప్రస్తుతం స్పీకర్, డిప్యూటీ స్పీకర్ వంటి రాజ్యాంగ బద్ధమైన పదవుల్లో ఉన్నాము కాబట్టి రాజకీయ సభ అయిన మహానాడుకు హాజరు కాలేక పోతున్నామని అన్నారు.తాను పాక్షికంగా మాత్రమే ఇక్కడ ఉన్నానని తన మనసంతా మహానాడు కార్యక్రమంలోనే ఉందని రఘురామకృష్ణంరాజు చెప్పుకొచ్చారు. అలాగే టీడీపీ సృష్టి కర్త నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించడంతో మహానాడుకు వెళ్లలేకపోయాననే బాధకు ఉపశమనం కలిగిందని అన్నారు. అలాగే ఎన్టీఆర్ గురించి ఎంత మాట్లాడిన తక్కువేనని, టీడీపీ పార్టీ స్థాపించిన 9నెలల్లోనే సుడిగాలి పర్యటన చేసి.. సీఎంగా ఎదిగి చరిత్ర సృష్టించారని కొనియాడారు. ప్రజల కోసం ఎన్టీఆర్ పెట్టిన టీడీపీ పార్టీ 40 సంవత్సరాలుగా కొనసాగుతూనే ఉందని.. ఆయన సిద్ధాంతాల పై మరో 40 ఏళ్లు కొనసాగుతుందని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు మీడియాతో చెప్పుకొచ్చారు.

## ధాన్యం రవాణాకు వాహనాలు అందుబాటులో ఉంచాలి

హైదరాబాద్: ధాన్యం రవాణా కోసం సమస్యలు తలెత్తకుండా రవాణా, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పని చేసి అవసరమైన వాహనాలు అందుబాటులో ఉంచాలని పౌరసరఫరాల శాఖమంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆదేశించారు. రైస్ మిల్లర్లు సహకరించని పక్షంలో ఇంటర్మీడియట్ గోదాములకు తరలించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్లు, అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఉత్తమ్ మాట్లాడారు. రైతులకు ధాన్యం చెల్లింపులు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసిన 48 గంటల్లోగా పూర్తి చేస్తున్నామన్నారు.ధాన్యం కొనుగోలు అంశంపై ఎలాంటి వ్యతిరేక వార్తలొచ్చాయి విచారించి చర్యలు తీసుకోవాలని, తప్పుడు వార్తలొస్తే వెంటనే ఖండించాలని మంత్రి ఆదేశించారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ పైలట్ ప్రాజెక్టు కింద మండలంలో ఎంపిక చేసిన గ్రామాల్లో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లలో 15 శాతం మాత్రమే నిర్మాణాలు ప్రారంభమయ్యాయని, మిగిలిన వాటిని వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.భూ భారతి చట్టం కింద పైలట్ మండలాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో ప్రజల నుంచి వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను పరిష్కరించి జూన్ 2న పట్టాలు పంపిణీ చేయాలన్నారు. వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ వానాకాలం పంట సాగుకు వ్యవసాయ శాఖ సన్నద్ధం కావాలని, విత్తనాలు, ఎరువుల కొరత రాకుండా కలెక్టర్‌లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# నర్సింహబస్తీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

హైదరాబాద్‌లోని నల్లకుంట డివిజన్ నర్సింహ బస్తీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. డివిజన్ కార్పొరేటర్ వై.అమృతతో కలిసి నర్సింహ బస్తీలో రూ.5లక్షలతో మంచి నీటి పైప్‌లైన్ ఏర్పాటు, రూ.35లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ బస్తీలోని అన్ని గల్లీల్లో తిరుగుతూ అక్కడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నర్సింహబస్తీలో ఉన్న సమస్యలను అన్నింటిని తాను తెలుసుకున్నానని చెప్పారు. మొదటి నుంచి బస్తీ అభివృద్ధికి తాను కృషి చేస్తున్నానని తెలిపారు. ఈ బస్తీలో ఇప్పటికే డ్రైనేజీ, మంచినీటి పైప్‌లైన్ పనులు చేయడం జరిగిందన్నారు. ఇప్పుడు సీసీ రోడ్డు పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి బస్తీలో కూడా అభివృద్ధి పనులు చేస్తున్నామని వెల్లడించారు.

# చరిత్రలో స్థానం కాదు.. చరిత్రనే సృష్టించిన నాయకుడు ఎన్టీఆర్

వివేకానంద రెడ్డి హత్య కేసులో నాలాంటి నాయకుడినే మోసం చేయగలిగారని అన్నారు. గుండెపోటుతో వివేకా చనిపోయారంటూ ప్రచారం చేశారని.. అందరిలా తాను కూడా నమ్మానని అన్నారు. అలాగే వారి ఆస్థాన పత్రిక కూడా అలానే వార్తను ఇచ్చిందని కామెంట్ చేశారు. ఎన్నికల బిజీలో ఉండి తాను కూడా ఆలోచించ లేదని.. మళ్లీ అసలు విషయం సాయంత్రానికి తెలిసిందన్నారు. వివేకాను గొడ్డలితో చంపారని.. రెండో రోజున వారి పత్రికలోనే నారాసుర రక్త చరిత్ర అంటూ రాసుకొచ్చారని ఫైర్ అయ్యారు. తనపై నెపం వేసేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. అలాంటి నేరస్తులతో రాజకీయం చేస్తున్నామని చంద్రబాబు అన్నారు.'సంతనూతపాడులో వీరయ్యచౌదరి, పల్నాడులో జంట హత్యలు జరిగితే తనకు అనుమానం వచ్చిందని అన్నారు. ఇప్పుడు నేను ఎవరినీ నమ్మడం లేదని.. ప్రతి ఒక్క విషయాన్ని వేరే విధంగా ఆలోచిస్తున్నానని తెలిపారు. కొంతమంది మన దగ్గర ఉండి వారికి కోవర్టులుగా పనిచేస్తూ వాళ్ల ప్రోత్సాహంతో ఇష్టానుసారంగా హత్యా రాజకీయాలు చేస్తున్నారు. మన వేలితో.. మన కంట్లోనే పొడుచుకునేలా చేస్తున్నారని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ వాళ్లు తమ వాళ్లను చంపుతున్నారంటూ చెడ్డపేరు తెస్తున్నారని అన్నారు. ఎవరైనా మన కార్యకర్తలు ఇలాంటి తప్పుడు పనిచేస్తే ఎవరిని ఉపేక్షించేది లేదని అన్నారు. నేరస్తులు ఖబడ్దార్.. నా వద్ద మీ ఆటలు సాగనివ్వనంటూ మాస్ వార్నింగ్ ఇచ్చారు. ఇది నా హెచ్చరిక.. కోవర్టులను తమ వద్దకు పంపి.. వారి ద్వారా అజెండాను నెరవేర్చుకోవాలనుకుంటే ఆ విషయాలను కూడా ఇక నుంచి పసిగడతామని అన్నారు. కోవర్టుల పట్ల జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. వలస పక్షులు వస్తాయి పోతాయి.. కానీ నిజమైన కార్యకర్త శాశ్వతంగా ఉంటారని తెలిపారు. పార్టీ బలోపేతం కావాలి.. అదే సమయంలో కోవర్టుల పట్ల జాగ్రత్తగా ఉండాలని చంద్రబాబు నాయుడు సూచించారు.నా తెలుగు కుటుంబం.. ఆరు శాసనాలు.. ఇది భవిష్యత్తుకు గేమ్?చేంజర్ అని చంద్రబాబు నాయుడు?అన్నారు. ఇది తెలుగువారి చరిత్ర తిరగరాయబోతున్నాయని తెలిపారు. పాత తరం విలువలు, కొత్త తరం ఆలోచనలు ఈ రెండు కలిపి ఆరుశాసనాలు రూపొందించామని తెలిపారు. ఈ శాసనాల ద్వారా తెలుగు ప్రజలను 2047 నాటికి ప్రపంచంలో నెంబర్?వన్‌గా నిలపాలని తన ధృఢసంకల్పం అన్నారు. మళ్లీ జన్మ ఉంటే తెలుగు జాతి కోసం తెలుగు గడ్డపైనే పుడతా అన్నారు. కార్యకర్తలే అధినేత, కార్యకర్తలే సుప్రీం ఇది.. పార్టీ సిద్ధాంతం అన్నారు. 45 రోజుల్లో కోటికి పైగా సభ్యత నమోదు చేసిన ఏకైక పార్టీ తెలుగుదేశం అని తెలిపారు. తొలిసారి అసెంబ్లీకి 65 మంది యువతకు సీట్లు ఇచ్చిన చరిత్ర టీడీపీది అన్నారు. రాబోయే 40 ఏళ్లకు రోడ్?మ్యాప్‌నకు రూపకల్పన చేసుకున్నామని తెలిపారు. ఇన్నేళ్లు తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడుతూ ఉందంటే దానికి కారణం పార్టీ కార్యకర్తలేనని పేర్కొన్నారు. భవిష్యత్తులో మీ సంక్షేమం సాధికారత కోసం పనిచేస్తానని అన్నారు. పార్టీ అందరికీ అండగా ఉంటుందన్నారు. ఎప్పుడు ఎన్నికలు పెట్టినా తెలుగుదేశం పార్టీ గెలవాలని.. ప్రజలు మెచ్చే రాజకీయ పాలన చేస్తామని చంద్రబాబు తెలిపారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ పార్టీ సృష్టికర్త నందమూరి తారక రామారావు 102వ జయంతి.ఈ సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఎక్స్ లో ఆసక్తికరమైన ట్వీట్ చేశారు. "యుగపురుషుడు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, తెలుగు వారి ఆరాధ్య దైవం, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు, సంక్షేమానికి కొత్త బాట చూపిన సంఘ సంస్కర్త, 'అన్న' నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాను. పేద ప్రజలకు కూడు, గూడు, గుడ్డ అనే మూడు అవసరాలను తీర్చడమే తన జీవితాశయం గా భావించిన ధీరోదాత్తుడు అన్న ఎన్టీఆర్. 'సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు' అనే నినాదంతో ప్రజాస్వామ్యానికి కొత్త అర్థం చెప్పిన దార్శనికుడు ఆయన.అన్నగా ఆడబిడ్డలకు ఆస్తి హక్కు ఇచ్చినా, మండల వ్యవస్థతో పాలనారంగాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లినా.. పక్కా ఇళ్ల నిర్మాణంతో పేదలకు అండగా నిలిచినా.. కిలో రెండు రూపాయలకే బియ్యాన్ని అందించి పేదల ఆకలి తీర్చినా.. ఏది చేసినా ఆయన మనసులో ఉన్నది ఒక్కటే.. "నా తెలుగు జాతి సగౌరవంగా తలెత్తుకుని నిలబడాలి" అనే సంకల్పం. చరిత్రలో స్థానం సంపాదించుకోవడం కాదు.. చరిత్రనే సృష్టించిన చిరస్మరణీయుడు అన్న ఎన్టీఆర్. ఈనాటికీ తెలుగుదేశం ఉజ్వలంగా ప్రకాశిస్తున్నదంటే అది ఆయన ఆశీర్వాద బలం. ఆ మహనీయుడి సంకల్పాన్ని నెరవేర్చేందుకు అహర్నిశలూ కష్టపడుతూనే ఉన్నాం. సమసమాజాన్ని సాధించే దిశగా సాగుతున్నాం. అనితరసాధ్యమైన ఎన్నో పనులు చేసిన అన్న నందమూరి తారకరామారావుకు మరొక్కమారు ఘన నివాళి అర్పిస్తున్నాను. అని రాసుకొచ్చారు.

యుగపురుషుడు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, తెలుగు వారి ఆరాధ్య దైవం, సంక్షేమానికి కొత్త బాట చూపిన సంఘ సంస్కర్త, 'అన్న' నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నానని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.పేద ప్రజలకు కూడు, గూడు, దుస్తులు అనే మూడు అవసరాలను తీర్చడమే తన జీవితాశయంగా భావించిన ధీరోదాత్తుడు అని కొనియాడారు."సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో ప్రజాస్వామ్యానికి కొత్త అర్థం చెప్పిన దార్శనికుడు ఎన్టీఆర్. అన్నగా ఆడబిడ్డలకు ఆస్తి హక్కు ఇచ్చారు. మండల వ్యవస్థతో పాలనారంగాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లారు. పక్కా ఇళ్ల నిర్మాణంతో పేదలకు అండగా నిలిచారు. కిలో రెండు రూపాయలకే బియ్యాన్ని అందించి పేదల ఆకలి తీర్చారు. ఏది చేసినా ఆయన మనసులో ఉన్నది ఒక్కటే.. "నా తెలుగు జాతి సగౌరవంగా తలెత్తుకు నిలబడాలి" అనే సంకల్పమే. చరిత్రలో స్థానం సంపాదించుకోవడం కాదు.. చరిత్రనే సృష్టించిన చిరస్మరణీయుడు అన్న ఎన్టీఆర్. ఈ నాటికీ తెలుగుదేశం ఉజ్వలంగా ప్రకాశిస్తోందంటే అది ఆయన ఆశీర్వాదబలమే. ఆ మహనీయుడి సంకల్పాన్ని నెరవేర్చేందుకు అహర్నిశలూ కష్టపడుతూనే ఉన్నాం. సమసమాజాన్ని సాధించే దిశగా సాగుతున్నాం.

# ఎన్టీఆర్ ఒక మహాశక్తి.. ఆయన ప్రతిఅడుగు నేటి తరానికి స్ఫూర్తి

"తెలుగువారి ఆత్మగౌరవం విశ్వవిఖ్యాత నట సార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు. ఒక సామాన్య వ్యక్తిగా ప్రారంభం అయిన ఆయన ప్రయాణం ఒక మహాశక్తిగా మారింది.సినీ నటుడిగా ఉన్నప్పుడు ప్రజలు కష్టాల్లో ఉంటే జోలె పట్టి ఆదర్శంగా నిలిచారు. ప్రజా నాయకుడిగా పేద ప్రజల ఆకలి తీర్చి సంక్షేమాన్ని దేశానికి పరిచయం చేశారు. సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్ళు అనే నినాదాన్ని నిత్య శ్వాసగా చేసుకొని ప్రజల గుండెల్లో దేవుడిగా నిలిచారు. ఆయన ప్రతి అడుగు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. ఆయన తెలుగు రాష్ట్రాలకు ఒక మహాశక్తి.. ఆ మహనీయుని జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నాను." అని రాసుకొచ్చారు. అంతకు ముందు సీఎం చంద్రబాబు కూడా ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఎక్స్ లో ఆసక్తికరమైన ట్వీట్ చేశారు.తెలుగుదేశం పార్టీ మహానాడు కడపలో అట్టహాసంగా జరిగింది. వేలాది మంది టీడీపీ కార్యకర్తల కేరింతలు, చప్పట్లతో పండుగ వాతావరణం నెలకొంది. పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు తన ప్రసంగంలో టీడీపీ సాధించిన విజయాలు, ఎదురైన కష్టాలు, గత ఐదేళ్లలో పార్టీ పడిన ఇబ్బందులు, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు గురించి మాట్లాడారు.అంతేకాదు, ఆరు శాసనాలను నారా లోకేష్ ప్రవేశపెడతారని ప్రకటించారు. దీంతో మహానాడులో ఒక్కసారిగా ఉత్సాహం వెల్లివిరిసింది. ఆ ఆరు శాసనాలు ఏమై ఉంటాయా అని అందరూ ఆసక్తిగా ఎదురుచూశారు.ఈ నేపథ్యంలో నారా లోకేష్ ప్రసంగం ప్రారంభించారు. టీడీపీ కార్యకర్తలు నినాదాలతో హోరెత్తించారు. లోకేష్ తన ప్రసంగంలో ఆరు శాసనాలను ప్రకటించారు:ముఖ్యంగా మహిళల గురించి మాట్లాడేటప్పుడు అందరూ జాగ్రత్తగా ఉండాలని లోకేష్ సూచించారు. 'గాజులు వేసుకున్నారా, చీర కట్టుకున్నారా?' వంటి మాటలను వాడకూడదని అన్నారు. మహిళలను గౌరవించడం మన సంప్రదాయమని గుర్తు చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మహిళా మంత్రిగా రోజా చేసిన వ్యాఖ్యలను ఆయన గుర్తు చేశారు. ఒకానొక సందర్భంలో రోజా, లోకేష్‌కు గాజులు, చీర పంపిస్తానని సవాల్ చేశారు. ఆ రోజుల్లో లోకేష్ కూడా గట్టిగా స్పందించారు. 'పంపించండి.. వాటిని మా ఆడబిడ్డలకు అందించి వారి ఆశీర్వాదం పొందుతా' అని సమాధానమిచ్చారు. ఆ పాత సంగతులను లోకేష్ మహానాడు వేదికగా గుర్తు చేసుకున్నారు. అంతేకాదు, అసెంబ్లీలో కుటుంబాల గురించి మాట్లాడిన వైసీపీ నేతలకు కూడా ఆయన గట్టిగా హెచ్చరికలు జారీ చేశారు.నారా లోకేష్ ప్రసంగం మహానాడుకు వచ్చిన కార్యకర్తలను ఆలోచింపజేసింది. తెలుగుదేశం పార్టీ తెలుగు జాతి కోసం పుట్టిన ఏకైక పార్టీ అని ఆయన అన్నారు. టీడీపీకి అధికారం కొత్త కాదని, ప్రతిపక్షం కూడా కొత్త కాదని ఆయన అన్నారు. టీడీపీ ఎప్పుడూ పేదలకు అండగా ఉంటుందని ఆయన గుర్తు చేశారు. అన్ని రంగాల్లో తెలుగువారు అగ్రస్థానంలో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. కార్యకర్తలు ఎత్తిన పసుపు జెండాను దించకుండా పార్టీని కాపాడుతున్నారని, వారికి శిరస్సు వంచి పాదాభివందనం చేస్తానని లోకేష్ అన్నారు. ఎన్టీఆర్ పెట్టిన టీడీపీ ముహూర్తం బలమైనదని, అందుకే నాలుగు దశాబ్దాల ప్రస్థానం సాగిస్తోందని ఆయన అన్నారు.మరోవైపు, మాజీ మంత్రి రోజా చీర, గాజుల సవాల్‌ను లోకేష్ గుర్తు చేయడంతో వైసీపీ నేతల్లో గుబులు మొదలైంది. గతంలో రోజా, లోకేష్‌పై తీవ్ర విమర్శలు చేశారు. అసెంబ్లీలో కూడా అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఒకసారి లోకేష్‌కు చీరలు, గాజులు పంపిస్తానని సవాల్ చేశారు. ఆ సంఘటన అప్పట్లో పెద్ద దుమారానికి దారితీసింది. ఇప్పుడు లోకేష్ మహానాడులో రోజా ప్రస్తావన తీసుకురావడం చర్చనీయాంశంగా మారింది. దీనిపై ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో వేచి చూడాలి.బాబూ జగ్జీవన్ రామ్ భవన్ లో గురుకులాల విద్యార్థులకు బహుమతులను ప్రధానం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ..విద్యా సంస్థలలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద పీట వేస్తున్నామన్నారు..తాను చదివింది అంతా ప్రభుత్వ స్కూల్ లోనే అని, అయితే నేడు ప్రైవేట్ స్కూల్ లో ఎక్కువ మంది చదువుతున్నారని వివరించారు.. దీనిపై అందరూ విశ్లేషించుకోవాలని కోరారు. ..ఇక ఖాసిం మా ఊరు అతను..చదివింది ప్రభుత్వ బడిలోనే, అప్పుడు ఆయన ఉస్మానియా యూనివర్సిటీ ప్రిన్సిపాల్ అయ్యాడని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలపై నమ్మక కలిగించాలని సూచించారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లో ఉందన్నారు.. అందరూ జీవితంలో రాణించేలా చదువుకోండి.. పిలిస్తే పలికేలా నేను ఉంటా.. పని చేస్తా.. యంగ్ ఇండియా నా బ్రాండ్.. నా బ్రాండ్ అంబాసిడర్లు మీరే అని పేర్కొన్నారు. అలాగే, ప్రజా ప్రభుత్వంలో దళిత బిడ్డలకు పట్టంకట్టామన్నారు. కులం వల్ల ఎవరికీ సమాజంలో గుర్తింపు రాలేని రేవంత్ రెడ్డి వెల్లడించారు.మీరు ఓటేస్తే.. సిఎం అయ్యా..సీఎం అంటే గాలి నుంచి ఊడి పడలేదు అన్నారు. మీ మధ్యలో ఉంట .. మీతోనే ఉంటానని పేర్కొన్నారు.

## శిశుపాలుడిలా తప్పులు.. చంద్రబాబుకు లోకేష్ వెన్నుపోటు పొడవడం, పార్టీని లాక్కోవడం ఖాయం

లోకేష్ వెన్నుపోటు పొడవడం.. పార్టీని, సీఎం కుర్చీని లాక్కోవడం ఖాయమంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పేర్ని నాని బుధవారం మీడియాతో మాట్లాడారు. 'పల్నాడులో జంట హత్యల్లో అన్యాయంగా పిన్నెల్లి సోదరులను ఇరికించారు. ఇలాంటి పాపాలు మూటకట్టుకుని ఏం సాధిస్తారు?. హత్యకు గురైన వారు, చేసినవారు టీడీపీ వారేనని స్వయంగా ఎస్పీ చెప్పారు. గ్రామంలోని రెండు టీడీపీ వర్గాల మధ్య ఆధిపత్యపోరులోనే హత్యలు జరిగాయని ఎస్పీ చెప్పారు. కానీ ఎఫ్ఐఆర్‌లో వైసీపి నేత పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడి మీద కేసు నమోదు చేశారు. హత్య కేసులోని ముద్దాయిల్లో ఒక్కరైనా వైఎస్సార్‌సీపీ జెండా పట్టుకున్నారా?. ఏనాడైనా ఫ్యాను గుర్తుకు ఓటేశారా?. ముద్దాయి కొత్త కారు కొంటే టీడీపీ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి దాన్ని ప్రారంభించారు. అదే కారులో వెళ్లి చంద్రబాబును కలిశారు. అలాంటి వ్యక్తి వైఎస్సార్‌సీపీ అని ఎలా చెప్తారు?.అంతులేని పాపాలను మూట కట్టుకుంటున్నారు. శిశు పాలుడులాగా పాపాలు చేస్తూ పోతున్నారు. చంద్రబాబు ఎన్టీఆర్‌ని వెన్నుపోటు పొడిచారు. అదే వెన్నుపోటు త్వరలోనే లోకేష్.. చంద్రబాబును పొడుస్తాడు. పార్టీనీ, సీఎం కుర్చీని లాక్కోబోతున్నారు. చంద్రబాబు అక్కచెల్లెళ్ళు ఎక్కడ ఉన్నారు?. ఏనాడైనా వారు చంద్రబాబు ఇంటి గడప తొక్కారా?. హైదరాబాద్, కుప్పం, అమరావతిలో వందల కోట్లతో ఇళ్లు కట్టుకుని గృహప్రవేశం చేస్తే అక్కచెల్లెళ్ళు ఎవరైనా వచ్చారా?. రాజమహల్, జైపూర్ ప్యాలెస్ లాంటి ఇళ్లు కట్టుకుని తోబుట్టువులను ఎందుకు పిలవలేదు?. కొత్త ఇంట్లో పాలు పొంగించేది ఇంటి ఆడపిల్లలే. మరి ఏనాడైనా ఆ ఆడపిల్లలు చంద్రబాబు ఇంటికి ఎందుకు రావటం లేదు?. నారా లోకేష్ తన తాత ఖర్జూరనాయుడు అని ఎందుకు చెప్పుకోలేక పోతున్నారు?. ఇలాంటివేమీ మేము అడగ దలచుకోలేదు.రాష్ట్రంలో మహిళలకి అన్యాయం జరిగితే విచారణ ఉండదు. పిఠాపురంలో దళితులను వెలేస్తే విచారణ ఉండదు. కానీ పవన్ కళ్యాణ్ సినిమాకి ఇబ్బంది అవుతుందనుకుని దియేటర్లపై విచారణ చేస్తున్నారు. సినిమా హాళ్ల వారు మీటింగ్ పెట్టుకుని బంద్ నిర్ణయం తీసుకుంటే ఆ విషయం ప్రభుత్వానికి తెలియదు. కనీసం ఆ శాఖ మంత్రికి కూడా బంద్ విషయం తెలీదు. ఒక సినిమా ప్రొడ్యూసర్ చెప్పేదాకా ప్రభుత్వానికి ఆ విషయం తెలియదురాష్ట్రంలో ఇంటిలిజెన్స్ ఏం పని చేస్తోంది?. పోలీసులందరినీ వైఎస్సార్‌సీపీ నేతలను వేధించటానికి మాత్రమే ప్రభుత్వం వాడుకుంటోంది. శాంతిభద్రతలను కాపాడటానికి పోలీసులను వాడటం లేదు. అందుకే చిన్నారులు, మహిళలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయి. సినిమాల విషయంలో మా హయాంలో తీసుకున్న నిర్ణయాలే ఇప్పటికీ అమలు చేస్తున్నారు. మా నిర్ణయాలు తప్పయితే ఈ సంవత్సరకాలంగా ఎందుకు అమలు చేస్తున్నారు?.పవన్ సినిమా వచ్చే ముందు థియేటర్లలో విచారణ చేయటానికి సిగ్గు లేదా?' అని వ్యాఖ్యానించారు.

# ప్రపంచ ప్రామాణికంగా భారత స్టాండర్డ్స్

పోషిస్తోందని ఆయన కొనియాడారు. కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి అధ్యక్షతన మంగళవారం ఢిల్లీలో జరిగిన బీఐఎస్ 9వ పాలక మండలి సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలో నాణ్యమైన మౌలిక సదుపాయాలను ప్రోత్సహించడంలో బీఐఎస్ అద్భుతంగా పనిచేస్తోందని ప్రశంసించారు. 2014-15 సంవత్సరంలో భారతదేశంలో కేవలం 2,000 ప్రమాణాలు మాత్రమే ఉండగా, 2025 నాటికి ఆ సంఖ్య 23,000లకు చేరిందని గుర్తుచేశారు. భవిష్యత్తులో ఈ ప్రమాణాల సంఖ్యను 55,000 వరకు పెంచడమే ప్రస్తుత ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.భారత్ రూపొందించిన ప్రమాణాలలో 95 శాతం అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా సమన్వయం (హార్మొనైజ్డ్) చేయబడ్డాయని, దీంతో భారత స్టాండర్డ్‌లు ఇప్పుడు ప్రపంచ ప్రామాణికంగా మారుతున్నాయని మంత్రి మనోహర్ పేర్కొన్నారు. బంగారం హాల్‌మార్కింగ్ విషయంలో దేశం గణనీయమైన అభివృద్ధి సాధించిందని తెలిపారు. ఇప్పటివరకు దేశంలోని 371 జిల్లాల్లో బంగారం హాల్‌మార్కింగ్ విధానం అమలులో ఉందని, దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలోనూ హాల్‌మార్కింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని వివరించారు.త్వరలోనే బులియన్ (బంగారు కడ్డీలు) హాల్‌మార్కింగ్‌ను కూడా ప్రారంభించనున్నట్లు కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. అదేవిధంగా, వెండి ఆభరణాల హాల్‌మార్కింగ్‌కు సంబంధించి విధాన నిర్ణయం తీసుకోవాల్సి ఉందని, దీనిపై కూడా త్వరలో కేంద్ర ప్రభుత్వం ఒక విధాన ప్రకటన చేస్తుందని కేంద్ర మంత్రి హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. భారతదేశంలో ప్రమాణాల పరిరక్షణ, నాణ్యత నియంత్రణ, వినియోగదారుల న్యాయ హక్కుల పరిరక్షణలో బీఐఎస్ పోషిస్తున్న పాత్ర స్పష్టంగా కనిపిస్తోందని నాదెండ్ల మనోహర్ అన్నారు.ఖర్చు చేసిందని చెప్పారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ నిధులను గాలికి వదిలేసిందని, కానీ తాము అలా చేయడం లేదని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మనసున్న నాయకుడని, ప్రజల కోసం నిజంగా పని చేస్తున్నారని భట్టి పొగడ్తల వర్షం కురిపించారు. తాము మాటలు చెప్పి ఓట్లు వేయించుకోవాలని చూడటం లేదని, నిజంగా పనులు చేస్తున్నామని చెప్పారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల కోసం 104 స్కూళ్లను కొత్తగా ఏర్పాటు చేయబోతున్నామని పేర్కొన్నారు. వారి చదువు, అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అలాగే తాము అధికారంలోకి వచ్చిన వెంటనే గురుకుల, సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు కాస్మొటిక్స్ చార్జీలను 200 శాతం పెంచామని అన్నారు. ఈ ప్రభుత్వం ప్రజలదేనని, దొరల పాలన కాదని భట్టి అన్నారు. ప్రజల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం నిజాయితీగా పని చేస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ రెండో తేదీన మంజూరు పత్రాలను అందిస్తామని ఉపముఖ్యమంత్రి వెల్లడించారు.

# మీకు నచ్చిన బుక్‌లో రాసుకోండి, రిటర్న్ గిఫ్ట్ ఇస్తాం

స్థానిక సంస్థల ప్రతినిధుల భేటీలో జగన్ మాట్లాడారు. ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోందని అన్నారు. తప్పుడు కేసులతో పాటూ దొంగ సాక్ష్యాలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. పల్నాడులో టీడీపీలోని రెండు వర్గాల మధ్య ఆధిపత్యపోరులో హత్యలు జరిగాయని చెప్పారు.టీడీపీలో గ్రూపు తగాదాలే దీనికి కారణమని ఎస్పీ చెప్పారని, ఇప్పుడు వైసీపీ ఇంఛార్జ్ పిన్నెల్లి మీద కేసులు పెట్టారని అన్నారు. ఇల్లీగల్ మైనింగ్ జరగలేదని అధికారులు రిపోర్టు ఇస్తే తప్పుడు కేసులు సెక్షన్లు పెట్టి మాజీ మంత్రి కాకాణిని అరెస్ట్ చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో చట్టం, రాజ్యాంగం ఉల్లంఘనకు గురవుతోందన్నారు. ఈ సారి 2.0లో కార్యకర్తలకు ప్రాధాన్యత ఉంటుందని హామీ ఇచ్చారు. అభివృద్ధి సంక్షేమంతో పాటూ కార్యకర్తల బాగోగులు చూసుకుంటామన్నారు. కార్యకర్తలకు ఎవరు అన్యాయం చేసినా నచ్చిన పుస్తకంలో రాసి పెట్టుకోవాలని సూచించారు. అధికారంలోకి వచ్చిన తరవాత వడ్డీతో సహా రిటర్న్ గిఫ్టులు ఇస్తామని హెచ్చరించారు, ఆంధ్రప్రదేశ్‌లో కూటమి పాలనలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు అవుతోందని, తప్పుడు కేసులు పెట్టడంతో పాటు దొంగ సాక్ష్యాలూ సృష్టిస్తున్నారని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల భేటీలో.. వైఎస్సార్‌సీపీ నేతలపై కొనసాగుతున్న కక్ష సాధింపు రాజకీయాలను ప్రస్తావిస్తూనే కూటమి కనుసన్నల్లో పని చేస్తున్న అధికారులకు మరోసారి హెచ్చరికలు జారీ చేశారు.రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతోంది. తప్పుడు కేసులు పెడుతున్నారు, తప్పుడు సాక్ష్యాలు సృష్టిస్తున్నారు. పల్నాడులో టీడీపీలో రెండు వర్గాల మధ్య ఆధిపత్యపోరులో హత్యలు జరిగాయి. హత్యకు ఉపయోగించిన వాహనం ఎవ్వరిదో తెలుసు, చంపిన వాళ్లు ఎవ్వరో తెలుసు. టీడీపీలో గ్రూపుల తగాదాలే దీనికి కారణమని స్వయంగా ఎస్పీ చెప్పారు. ఇప్పుడు మన పార్టీ ఇన్‌ఛార్జి పిన్నెల్లిమీద కేసులు పెట్టారు. ఇల్లీగల్ మైనింగ్ లేదని అధికారులు రిపోర్టు ఇస్తే.. తప్పుడు కేసు, తప్పుడు సెక్షన్లు పెట్టి మాజీ మంత్రిని కాకాణిని అరెస్టు చేశారు. టీడీపీ కార్యాలయంపై ఘటన విషయంలో ఇప్పుడు ఆర్కేమీద కేసు పెడుతున్నారు.ఈ మధ్యకాలంలో అనేక దారుణాలు కూడా వెలుగు చూస్తున్నాయి. చట్టం, రాజ్యాంగం ఉల్లంఘనకు గురవుతోంది అని అన్నారాయన. రిటర్న్ గిఫ్ట్ తప్పదుఈ సారి 2.%ా%లో కార్యకర్తలకు ప్రాధాన్యత ఉంటుంది. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం మాత్రమే కాదు, కార్యకర్తలకూ ప్రాధాన్యత ఉంటుంది. కార్యకర్తల బాగోగులను చూసుకుంటాం.

అఖండ భూమి

శుక్రవారం 30-05-2025

# దేవస్థానం స్వర్ణదారు లైన శ్రీ స్వామి అమ్మ వార్లు

**శ్రీశైలం మే 29 (అఖండ భూమి న్యూస్):** శ్రీ,భ్రమరాంబమల్లికార్జున అమ్మవారి దేవస్థానంలో ఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకొని స్వర్ణరధారూఢులైన శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలను జరిపించబడ్డాయి. కాగా ఆరుద్రోత్సవంలో భాగంగా ఈ రోజు వేకువజామున శ్రీస్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి. ఈ ఈ పూజాదికాలలో ముందుగా అర్చకస్వాములు లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు. తరువాత రథారూఢులైన శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిపించబడ్డాయి. కాగా వర్షం కారణంగా స్వర్ణరథోత్సవం, నిలుపుదల,చేయడబడింది., సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా రథోత్సవంలో పలు కళా బృందాల కోలాటం, తప్పెట చిందు మొదలైన కళారూపాలు కూడా ఏర్పాటు చేయబడ్డాయి.

పూజాదికాలలో సహాయ

క వీ ం ష న ల్











# చందానగర్ జిహెచ్ఎంసి డి సీ సాబ్ చర్య తీసుకుంటారా లేదా...!

**శేరిలింగంపల్లి మే 29 (అఖండ భూమి న్యూస్):** భవనం పైనుంచి ప్రమాదవశాత్తు కిందపడి భవన నిర్మాణ కార్మికుడు మృతి చెందిన సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మియాపూర్ లోని మదీనగూడలో నిర్మాణంలో ఉన్న భవనంలో కార్మికుడిగా పనిచేస్తున్న చత్తీస్ ఘడ్ చెందిన బికెన్ (21) ప్రమాదవశాత్తు భవనం పైనుండి మూడవ అంతస్తు నుంచి కింద పడిపోయాడు.ఈ ఘటనలో తీవ్రంగా గాయపడి బికెన్ తీవ్ర రక్తస్రావంతో అక్కడికక్కడే మృతి చెందాడు. జరిగిన సంఘటన తెలుసుకున్న పోలీసులు స్థలానికి చేరుకొని పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్ కు తరలించారు. అనంతరం భవన యజమాని పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. భావన నిర్మాణ కార్మికుడికి సరైన ఆధారాలు లేకపోవడంతో జారిపడినట్లు తెలుస్తోంది. ఇందులో భవన యజమానికి బాధ్యత ఉందని, తక్షణమే ఇతనిని అరెస్టు చేసి బాగున్నాను నిర్మాణాన్ని నేర్పుదాయాలా పోలీసులు చేయాలని బాధితులు డిమాండ్ చేశారు, మియాపూర్ లోని మదినాగూడలో కొనసాగుతున్న నిర్మాణం పట్ల యాజమాన్యం సరైన రక్షణ చర్యలు తీసుకోకపోవడంతోనే ప్రమాదం చోటు చేసుకుందని కార్మిక సంఘం ప్రతినిధులు ఆరోపిస్తున్నారు.యాజమాన్యం మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి న్యాయం చేయాలంటూ డిమాండ్ చేశారు.చర్యలు తీడుకుంటాం:చందానగర్ డీసీ మోహన్ రెడ్డి మియాపూర్ మదినాగుడలో అక్రమంగా కొనసాగుతున్న నిర్మాణంపై చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే సదరు నిర్మాణంపై స్పీకింగ్ ఆర్డర్స్ ఉన్నాయి. మరోసారి పరిశీలించి, అనుమతులు రద్దు చేసి, భవనాన్ని సీజ్ చేస్తాంమని, చందానగర్ డిసీ మోహన్ రెడ్డి అన్నారు

**శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ కార్యాలయంలో ఇదే తంతు...**

నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన జోనల్ కమిషనర్ నాలుగు నుండి ఏడు అంతస్తుల వరకు అనుమతులు ఎలా ఇస్తున్నాడో తెలుసుకోవాల్సిన అవసరం చాలా ఉందని పట్టణ ప్రజలు ముక్కు మీద వేలేసుకుంటున్నారు, ఎవరు ఇందులో హస్తముందని మీడియా కోడై కూసిన చైన్ మెన్లు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, అవుట్సోర్సింగ్ ఐలయ్య లాంటి వ్యక్తుల ద్వారా భావన యాజమాన్యానికి వీళ్లకు లింకులు ఉన్నట్లు తెలుస్తోందని ప్రజల సమాచారం, ఈ సమాచారాలను పక్కనపెట్టి భవన నిర్మాణ యజమానులకు, జోనల్ కమిషనర్ కార్యాలయంలో పనిచేసే టౌన్ ప్లానింగ్ అధికారులపై ఆర్టిఐ యాక్ట్ ప్రకారం కింద తగిన సూచనలు తీసుకొని ఫిర్యాదు చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురావాల్సిన బాధ్యత మీడియాకి ఉందని తెలుస్తోంది, దొంగలు దొంగలు కలిసి ఉల్లు పంచుకున్నట్లు తయారయ్యారని ఇలాంటి వాళ్లను నల్లమల అడవిలో, అచ్చంపేట నాగర్ కర్నూల్, కొల్లాపూర్ జిల్లాలకు బదిలీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు, ఇలాంటి సిబ్బంది ఉన్నా లేకున్నా ఒకటే నన్ని ప్రజలు భావిస్తున్నారు.





# ప్రపంచ దేశాల ముందు భారత్ పరువు తీసిన మోడీ ..!



జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు..




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 29 (అఖండ భూమి న్యూస్):** అమెరికా ఆదేశించిందని మన ఆడబిడ్డల సింధూరాన్నీ తుడిచిన వారినీ ఆపరేషన్ సింధూర్ తో బుద్ధి చెప్పకుండా మధ్యలో నిలిపేసి ప్రపంచ దేశాల ముందు భారత్ పరువు ప్రధానమంత్రి మోడీ తీశారని అన్నారు. రాష్ట్రంలో దేశంలో రాబోయేది కాంగ్రెస్ పార్టీ అని కార్యకర్తలకు గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కిందిస్థాయి నుండి మరింత పటిష్టంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రజలకు సేవ చేసే విధంగా కాంగ్రెస్ నాయకులు లక్ష్యం పెట్టుకోవాలన్నారు. యంత్రాంగం లో జరిగే తప్పులను సరిచేస్తూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. చిన్న చిన్న గొడవలకు వివాదాలు చేస్తే పార్టీ నుండి సస్పెండ్ చేస్తాము అని హెచ్చరించారు. కార్యకర్తలు ఐక్యంగా ఉంటే అందరికీ పదవులు ఇచ్చే విధంగా కృషి చేస్తాం అని హామీ ఇచ్చారు. కార్యకర్తలు మన గెలుపు కోసం కష్టపడ్డారు ఇప్పుడు వారి రుణం తీర్చుకోవడానికి సమయం ఆసన్నమైంది వారికోసం పనిచేసి వారిని గెలిపించి నాయకులు గా తీర్చిదిద్దుతాం అని అన్నారు.అందరూ పార్టీ సమావేశాలు తప్పకుండా రావాలన్నారు. ఏఐసీసీ ఆదేశాలు మేరకు గ్రామ,మండల,బ్లాక్ కమిటీలు ఏర్పాటుకు అందరూ సహకరించాలన్నారు. కార్యకర్తలకు బాధ్యతలు,పదవులు ఇవ్వడమే మా లక్ష్యం అన్నారు. భూ భారతీ ద్వారా రైతుల సమస్యలు పరిష్కరిస్తున్నాము. అని గుర్తు చేశారు. కెసిఆర్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో కమిషన్లు తిన్నారు అని ఆరోపించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇళ్లు ఇస్తుంది అన్నారు. ఒక్కొక నియోజకవర్గానికి 10000 ఇల్లు ఇవ్వడానికి ప్రణాళిక సిద్ధంగా ఉందని అన్నారు. మన వాళ్ళు వేరే వాళ్ళు అనే తేడా లేకుండా ప్రతి పేదవాడికి ఇల్లు అందిస్తాం. ఇల్లు నిర్మాణ పనులను బట్టి నిధులు మంజూరు అవుతాయి అని గుర్తు చేశారు. జై బాపు జై భీం జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమము గ్రామ గ్రామాన తీసుకు వెళు_న్నారు ఈ కార్యక్రమాన్ని ఇంకా గట్టిగా ప్రజల్లోకి తీసుకుపోవాలి అని పిలుపునిచ్చారు. పార్టీ లేకుంటే కండువా లేకుంటే మనకు అవకాశం ఇచ్చేది ఎవరు అని ప్రశ్నించారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ బలంగా నిలబడాలంటే ముందుగా మన ప్రభుత్వం అధికారంలో ఉండాలి. మనలో మనం కలిసి ఉండాలన్నారు. పాత కొత్త అనే తేడా ఉండకూడదు. పార్టీని బలోపేతం చేయాల్సిన బాధ్యత మనపైన ఉంది ఉన్నారు. ఎవరైతే కింది స్థాయిలో పార్టీ జెండా మోసి బలోపేతానికి పనిచేశారో వారిని గుర్తించి వారికి పదవులు ఇస్తాం అన్నారు. క్రమశిక్షణ కలిగిన వారికే పార్టీ పదవులు వస్తాయి మరోసారి గుర్తు చేశారు. అభివృద్ధి చేయడంలో పోటీ పడాలి తప్ప, అడ్డుకోవడంలో కాదు .. ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ. అభివృద్ధి చేయడంలో పోటీ పడాలి తప్ప అడ్డుకోవడంలో కాదని కామారెడ్డి అభివృద్ధికి ముందుండి కలిసి రావాలి తప్ప అడ్డుకోవడానికి ముందు కాదని గుర్తు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ప్రజలు మనల్ని నాయకుడుగా ఉన్నందుకు ప్రజల సమస్యలు తీర్చడానికి ఎక్కువ సమయం ఇవ్వాలని అప్పుడే ప్రజా నాయకుల అవుతాం తప్ప పదవుల కోసం పాకలాడితే కుదరదని అన్నారు. బిజెపి రాష్ట్రానికి చేసిందేమిటి లేదని ప్రజలను రెచ్చగొట్టే అధికారంలోకి రావాలని చూస్తుంది తప్ప ప్రజల కోసం పనిచేయడం లేదని ఆరోపించారు. పెహల్గావ్ ఉగ్రవాదులు దాడి చేసి అమాయకులను పొట్టన పెట్టుకుంటే కాంగ్రెస్ పార్టీ పాకిస్తాన్ ఉగ్రవాదంపై ఎలాంటి చర్యలు తీసుకున్న కేంద్రానికి అండగా ఉంటామని మాదిస్తానం మద్దతు తెలిపిందని అన్నారు. డోనాల్డ్ ట్రంప్ ఫోన్ చేశాడని కాల్పులు విరమించే వెనక్కి తాగి మా సైనికులను ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీశారని అన్నారు. 1971 అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ పరాయి దేశాలు మా అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోవద్దు అని ఎవరికి తలగకుండా యుద్ధం చేసి 95000 బందీలను చేసిన ఘనత కాంగ్రెస్ వాటిది ఇందిరా గాంధీకే దక్కుతుందన్నారు.ఇవన్నీ మనం ప్రజలకు చెప్పాలి అని చిన్న చిన్న గొడవలు పక్కన పెట్టి రాబోయే ఎన్నికల్లో ముందుకు వెళ్లాలి అని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అనుబంధ సంఘాల ప్రెసిడెంట్లు మండల అధ్యక్షులు గ్రామ అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి లు మాజీ ఎంపీటీసీలు సర్పంచులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కె ఎస్ ఆర్ టీం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**అనకాపల్లి జిల్లా నాతవరం మండలంమే 29 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రంలో జూన్ 3న జరగబోయే శ్రీశ్రీశ్రీ కోటమ్మ అమ్మవారి పండగ సందర్భంగా నాతవరం గ్రామ పెద్దలు సహకారంతో కె ఎస్ ఆర్ టీం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం తేదీ 31 ఐదు 2025 శనివారం ఉదయం 9 గంటల నుండి నాతవరం గ్రామపంచాయతీ వద్ద నిర్వహించబడుతుందని ఈ వైద్య శిబిరానికి జనరల్ మెడిసిన్ డాక్టర్ పావని డాక్టర్ దేదీప్య పరీక్షించి చికిత్స చేయబడును మలేరియా టైఫాడ్ డెంగ్యూ కి ఉచితంగా మందులు ఇవ్వబడుతుందని వేణుగోపాల మల్టీస్పెషల్టి హాస్పిటల్ నర్సీపట్నం వారి సహకారంతో జరుగునని తెలిపారు ఈ వైద్య శిబిరానికి ప్రజలు సహకరించి దిగ్విజయం చేయాలని కె ఎస్ ఆర్ టీం తెలియజేయడమైనది

# కల్వకుంట్ల కవిత బి ఆర్ ఎస్ పార్టీ నుండి సస్పెండ్



**హైదరాబాద్ మే 29 (అఖండ భూమి న్యూస్):** ఏ క్షణమైనా కల్వకుంట్ల కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేసే అవకాశాలు ఉన్నట్లు సమాచారం, కేటీఆర్ ను తీసిపడేసినట్లుగా కల్వకుంట్ల కవిత మాట్లాడడం ఇప్పుడు వివాదంగా మారింది. ఈ నేపథ్యంలోనే కల్వకుంట్ల కవితకు గులాబీ పార్టీ ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు కూడా కౌంటర్ ఇచ్చారు. కల్వకుంట్ల కవిత మాట్లాడిన మాటలు క్షమించరానివి అంటూ ఫైర్ అయ్యారు. గులాబీ పార్టీకి నష్టం జరిగేలా ఆమె మాట్లాడారని నిప్పులు చెరిగారు.కల్వకుంట్ల కవితకు అంత ఆవేశం ఎందుకు ? కాస్త ఓపిక పడితే సరిపోయేది అని మండిపడ్డారు. లేఖ లీక్ అంశంపై కేసీఆర్ మాట్లాడుతారు కదా%ా%? అంత తొందర ఎందుకు ? అంటూ రెచ్చిపోయారు. కెసిఆర్ మీకే కాదు లక్షలాది మంది ప్రజలకు కూడా కేసీఆర్ దేవుడే అంటూ తక్కలపల్లి రవీందర్ కౌంటర్ ఇచ్చారు. ఇక కెసిఆర్ ఆదేశాల మేరకే రవీందర్రావు ఇలా మాట్లాడినట్లు తెలుస్తోంది. ఇవాళ సాయంత్రం లోపు పార్టీ నుంచి కూడా సస్పెండ్ చేస్తానని సమాచారం.

# టాయిలెట్లు కడుగుతే తప్పేంటి అన్న ఎస్సి గురుకుల సెక్రటరీ అలుగు వర్షిణిని విధుల నుండి తొలగించాలి

## మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక రాజనర్సు డిమాండ్



**బెల్లంపల్లి మే 29 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ గురుకుల సొసైటి సెక్రటరీ అలుగు వర్షిణి ఒక వీడియోలో మాట్లాడుతు...గురుకుల పాఠశాలలో విద్యార్థులు టాయిలెట్లు కదుగుతే తప్పేంటి,వారి రూమ్లు వారే క్లిన్ చేసుకోవాలి వారి బట్టలు వారే ఉత్కోవాలి,ఎవరచ్చి చేస్తారు వారేమైన పై కులం నుండి వచ్చారా అని విద్యార్థుల పట్ల అవమాన కరంగా మాట్లాడిన గురుకులాల సొసైటి సెక్రటరీ అలుగు వర్షిణి ని తనను విదుల నుండి తప్పించాలని మాదిగ హక్కుల దండోరా డిమాండ్ చేస్తుంది.ఈ సందర్భంగా రాజనర్సు మాట్లాడుతూ...ఎస్సి గురుకుల పాఠశాలలు ఉన్నాయి కాబట్టే మీరు గురుకుల పాఠశాలలకు సెక్రటరీగా ఉన్నారన్న విషయాన్ని మర్చిపోవద్దు అని గుర్తుశారు.మన రాష్ట్ర ప్రభుత్వం ఎస్సి, ఎస్టీ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగ స్థానాల్లో గౌరవ ప్రదంగా ఉండలని చదువు ద్వారానే ఒక సామాన్యుడు అసామాన్యుడుగా మారి సమాజంలో గౌరవం పొందుతాడని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనలతో లక్షలాది రూపాయలు వెచ్చించి గురుకుల పాఠశాలలు కట్టించి వేలాది రూపాయల జీతాలు ఇస్తూ మిమ్మలను నియమిస్తే మీరు ఇలా మా గురుకుల విద్యార్థుల పట్ల అత్యంత అవమాన కారంగా మాట్లాడడం బాధాకరం అన్నారు. ఎస్సి గురుకుల పాఠశాలలో సొసైటి సెక్రటరీగా ఎస్సి సెక్రటరీని మాత్రమే నియమించాలని మాదిగ హక్కుల దండోరా డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గంగారపు రమేష్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు,కుషణపల్లి నారాయణ,రాష్ట్ర సీనియర్ నాయకులు, అకునూరి రాజ్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి,ఇడిగిరాల ప్రసాద్ జిల్లా కార్యదర్శి,గొగర్ల శేఖర్ నియోజక వర్గ చెరికల ఇంచార్జి,ఎనగందుల శివాజీ పట్టణ అధ్యక్షుడు,బెజ్జలా సంపత్ పట్టణ కార్యదర్శి,వేముల మల్లేష్ కోశాధికారి,తుంగపల్లి వెంకటేశ్ పట్టణ సీనియర్ నాయకులు, రాజు తదితరలు పాల్గొన్నారు...

# సివిల్స్ ర్యాంకర్ సాయి శివానికి అభినందన

## సన్మానించిన టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్



**హైదరాబాద్ మే 29 (అఖండ భూమి న్యూస్):** ( కే.బి. రాజు) సివిల్స్లో ప్రతిభ కనబరిచి 11వ ర్యాంకు సాధించిన వరంగల్కు చెందిన ఇట్టబోయిన సాయి శివానిని టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ అభినందించారు. తన తల్లిదండ్రులు రాజు, రజితతో కలిసి సాయి శివానిని ఆయన సత్కరించారు. సివిల్స్ ర్యాంకర్ సాయి శివాని మేనమామ ప్రకాశ్ రావు ఆర్టీసీలో డీఎం హోదాలో విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్లోని బస్ భవన్లో గురువారం ఆమె తన కుటుంబ సభ్యులతో మర్యాదపూర్వకంగా సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ను కలిశారు,సాధారణ కుటుంబానికి చెందిన సాయి శివాని.. సివిల్స్లో చిన్న వయసులోనే అత్యుత్తమ ర్యాంకు సాధించి యువతకు స్ఫూర్తిగా నిలిచారని ఈ సందర్భంగా సజ్జనర్ కొనియాడారు. ఈ డిజిటల్ యుగంలో స్మార్ట్ ఫోన్ ముట్టుకోకుండా, సోషల్ మీడియా జోలికి వెళ్లకుండా అనుకున్న లక్ష్యాన్ని ఆమె సాధించారని ప్రశంసించారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి ఉన్నతంగా రాణించాలని ఆమెకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీజీఎస్ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మునిశేఖర్, సిరిసిల్ల డీఎం ప్రకాశ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఆల్విన్ కాలనీ డివిజన్ నుండి జైహింద్ సభకు తరలివెళ్లిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**రంగారెడ్డి మే 29 (అఖండ భూమి న్యూస్):** ఆపరేషన్ సిందూర్ ను రాజకీయంగా వాడుకుంటున్న బీజేపీని ఎండగట్టడం, భారత్-పాకిస్థాన్ కాల్పుల విరమణ పై ట్రంప్ వ్యాఖ్యలకు మౌనంగా ఉన్న ప్రధాని మోడీ తీరును విమర్శించడం, సైనికులకు సంఘీభావం తెలపడమే లక్ష్యంగా ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు బాచుపల్లి రోడ్డులో నిర్వహిస్తూ ముఖ్యఅతిధిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, జైహింద్ యాత్ర సభ కార్యక్రమానికి 124 ఆల్విన్ కాలనీ డివిజన్ తరపునుండి డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# భారత సైన్యానికి మద్దతు తెలుపుతూ జైహింద్ కార్యక్రమం నిర్వహించిన కాంగ్రెస్ నేతలు...




**హైదరాబాద్ మే 29 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గం బాచుపల్లి రోడ్ లో భారత సైన్యానికి మద్దతు తెలుపుతూ జైహింద్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగావివిఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇంజనీరింగ్ కాలేజ్ నిజాంపేట్, బాచుపల్లి రోడ్డు లో ర్యాలీ చేపట్టి అనంతరం కే జి ఆర్ కన్వెన్షన్ వద్ద సభ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపిటి జైపాల్ మంత్రులు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కార్పొరేషన్ చైర్మన్లు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

అఖండ భూమి
శుక్రవారం 30-05-2025

# పేదింటి ఆడపిల్ల వివాహానికి పూస్తే,మట్టెలు అందజేత

108 మంది కి పుస్తే,మట్టెలు అందజేస్తామన్న అయిత బాలకిషన్ లలిత దంపతులు..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 29 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన అయిత బాలచంద్రం లలిత దంపతులు మద్దికుంట గ్రామానికి చెందిన తోట బిక్షపతి చిన్న లక్ష్మి ల కుమార్తె అంజలి వివాహానికి పుస్తె మట్టే లను శ్రీ పరంజ్యోతి అమ్మ భగవాన్ ఆలయంలో అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ నేటి సమాజంలో కోట్ల రూపాయల డబ్బు ఉన్న పేదవారికి సహాయం చేయాలనే ఆలోచన కొద్దిమందిలో మాత్రమే ఉంటుందని అలాంటి వారిలో అయిత బాలచంద్రం లలిత దంపతులు ఒకరని అన్నారు,108 మంది ఆడపిల్లల పెళ్లిళ్లకు పుస్తే,మట్టలు ఇవ్వడానికి ముందుకు రావడం వారికి ఉన్న సామాజిక సేవ కునిదర్శనమని వారికి ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఇప్పటివరకు 30 మందికి పుస్తె మట్టలను అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రం చంద్రశేఖర్, గోవింద్ భాస్కర్,శ్రావణి, స్వరూప లు పాల్గొనడం జరిగింది.

# టిడిపి యువనేత నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన సలాది



**ఆలమూరు, మే 29 (అఖండ భూమి న్యూస్):** కడప గడపలో తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువనేత,తెలుగు జాతి సమగ్రాభివృద్ధికి ఆరు శాసనాలు ఇచ్చిన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఆలమూరు మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి సలాది నాగేశ్వరరావు.

## జన హృదయాల విజేతకు
# వాడ వాడల జన్మదిన వేడుకలు

ఆర్యవైశ్య ప్రముఖుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన ప్రత్తిపాటి జన్మదిన వేడుకలు





**చిలకలూరిపేట మే 29 (అఖండ భూమి న్యూస్):** నియోజవర్గ అభివృద్ధి ప్రదాత అజాత శత్రువు అందరివాడు అభివృద్ధికి చిరునామా జన హృదయాల విజేత మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు జన్మదినోత్సవన్నీ పురస్కరించుకొని వాడా వాడల జన్మదిన వేడుకలను ఘనంగా జరిగాయి, పట్టణంలోని భాస్కర్ ఫ్యాన్సీ వద్ద ఆర్యవైశ్య ప్రముఖుల ఆధ్వర్యంలో 100 కేజీల లడ్డు జున్ను కేకును కట్ చేసి పార్టీ నాయకులకు అభిమానులకు పంపిణీ చేశారు అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, బిస్కెట్లు ,పండ్లు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ నెల్లూరి సదాశివరావు, టీడీపీ నాయకులు ఆర్య వైశ్య ప్రముఖులు మాట్లాడుతూ ప్రజలకు మంచి చేయాలన్న సంకల్పం, దాన్ని నెరవేర్చే చిత్తశుద్ధి ఉంటే ఏ నాయకుడైనా ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేస్తాడన్నది ఎంత సత్యమో మన నాయకుడు పత్తిపాటి 25 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ చరిత్ర చూసిన వారికి అవగతం అవుతుందని, అనునిత్యం ప్రజల్లో ఉంటూ, వారి సమస్యల సాధనకోసం నిరంతరం పాటుపడుతున్న ఏకైక వ్యక్తి మన మాజీ మంత్రి , ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావే నని కొనియాడారు.నిరంతరం నియోజకవర్గ అభివృద్ధి పేద ప్రజలకు ఏదో చేయాలనే తపన తాపత్రయం కాంక్షించే మన అందరివాడు మన ప్రత్తిపాటి కి సర్వమత దేవుళ్ళ ఆశీస్సులు ప్రజల దివెనలతో నిండు నూరేళ్లు ఇలాంటి పుట్టినరోజులు జరుపుకోవాలని ముక్తకంఠంతో ప్రతిపాటికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని,జనసేన సమన్వయకర్త తోట రాజా రమేష్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జవ్వాజి మదన్మోహన్.. ఎడ్లపాడు మండల అధ్యక్షులు కామినేని సాయిబాబా. టిడిపి నాయకులు దగ్గు ముల్లి సాంబశివరావు. కక్కెర నాగేశ్వరావు. షేక్ అజహారుద్దీన్. అబ్దుల్ మజీద్. ఆరే మల్లి. రాము. జి సి యూత్ కరీముల్లా. టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు షేక్ జాకిర్. మజహరుద్దీన్ . మహమ్మద్ రఫీ. కేబీ రోడ్డు మస్తాన్ వలి. సయ్యద్ రఫీ. ఎలగాల ఏసుబాబు. తన్నీరు పుల్లారావు. మునిసిపల్ కౌన్సిలర్లు. బేరింగ్ మౌలాలి. సాయి తిరుమల. కూనాల ప్రమీల. కొత్త కుమారి. రాయని హరిత.కంచర్ల కరుణ జంగా సుజాత. ఆర్యవైశ్య సమైక్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# జూన్ నెల పింఛన్ ముందుగానే పంపిణీ

ఎంపిడిఓ సిహెచ్. సూర్యనారాయణ



**వేపాడ మే 29 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక పింఛన్లను వృద్ధులకు దివ్యాంగులకు ముందుగానే పంపిణీ చేయడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్. సూర్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.వచ్చేనెల అనగా జూన్ నెల సంబంధించి పింఛన్ ఒకటో తేదీన పంపిణీ చేయాల్సి ఉండగా ఒకటవ తేదీ ఆదివారం సెలవు దినం కావడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈనెల 31వ తేదీన జూన్ 2వ తేదీన పింఛన్లు పంపిణీ చేయాలని ఆదేశాలు జారీ చేయడంతో ఈ నెల 31న పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.కావున పింఛన్ లబ్ధిదారులు ఈ విషయాన్ని గమనించి పింఛన్ల సొమ్మునుఅందిపుచ్చుకోవాలని ఆయన కోరారు.

# సూపర్ సిక్స్ పథకాలు తక్షణమే అమలు చేయాలి

వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు..





**శంఖవరం మే 29 (అఖండ భూమి న్యూస్):** ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను తక్షణమే అమలు చేయాలని ఏడాది పాలన దాటిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. రౌతులపూడి మండలం లచ్చిరెడ్డి పాలెంలో గిరిబాబు పర్యటించారు. గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. గ్రామ ప్రముఖుడు మాజీ ఎంపీటీసీ యెనుముల రాజబాబు విగ్రహానికి గిరిబాబు పూలమాలవేసి నివాళులర్పించి గ్రామానికి రాజబాబు చేసిన సేవలను కొనియాడారు. రాజబాబు కుటుంబంతో మా కుటుంబానికి ఎంతో అనుబంధం ఉందన్నారు. వైస్ ఎంపీపీ సూర్రెడ్డి సాయి నివాసంలో ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో గిరిబాబు పాల్గొన్నారు. గిరిబాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో వైసిపి పార్టీకి ఉన్న ఆదరణ తగ్గలేదని ప్రజల్లో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి ప్రజలు మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మీ శివకుమారి, జడ్పిటిసి గొల్లు చిన్న దివానం, వాసిరెడ్డి జమీల్ చింతకాయల సత్యనారాయణ, కాకి నాని, గొల్లు వెంకటరమణ, పులి మధు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# మహానాడులో సీఎం చంద్రబాబుతో ఎమ్మెల్యే కోళ్ళ



**వేపాడ మే 29 (అఖండ భూమి న్యూస్):** కడపలో మూడవ రోజు జరిగిన మహానాడు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడని శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి కలిశారు. అలాగే శృంగవరపుకోట నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారన్నారు. అలాగే అన్న ఎన్టీఆ మహానాడు కన్నుల పండుగగా జరిగిందని మహానాడు వేదికగా యువ నాయకుడు రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ చర్చించిన 6 అంశాలు ప్రశంసనీయమని, కార్యకర్త అధినేత శ్రీ శక్తి అంశాలు బాగున్నాయన్నారు. సామాజిక న్యాయం పేదల ప్రగతి అన్నదాతకు అండగా ఉంటామని చెప్పడంతో పాటు ప్రణాళికలు సిద్ధం చేయాలని నిర్ణయించడం అభినందనీయమన్నారు. పసుపు వర్ణంతో మహానాడు శోభాయమానంగా కనువిందు చేసిందని ఈ కార్యక్రమానికి హాజరవడం ఆనందంగా ఉందన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు వేగవంతంగా నిర్మించుకోవాలి



రాష్ట్ర పర్యటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు..







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 29 (అఖండ భూమి న్యూస్):** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులందరూ త్వరగా ఇండ్లు నిర్మించుకోవాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖా మంత్రి జూపల్లి కృష్ణా రావు అన్నారు. శుక్రవారం బాన్సువాడ లో బీర్కూర్, నసురుల్లాబాద్ మండలాల మహిళా లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల అవగాహన సదస్సు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేద వాళ్లకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్వంత ఇంటి స్థలం ఉంటే 5 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేస్తున్నదని తెలిపారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఇండ్ల నిర్మాణాలను త్వరగా నిర్మించుకోవాలని తెలిపారు. రాష్ట్రం లోని మహిళల సంక్షేమం కోసం ఆర్టీసీ లో ఉచిత రవాణా సౌకర్యం కల్పించిందన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 రూ. లకే వంట గ్యాస్ సిలెండర్, సన్న బియ్యం, రుణ మాఫీ పథకాలను ప్రవేశపెట్టి అమలు పరుస్తున్నదని తెలిపారు. 8 లక్షల కోట్ల అప్పు ఉన్నప్పటికీ ప్రతీ నెల 6500 కోట్ల వడ్డీ చెల్లిస్తూ ప్రభుత్వం పేద వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని తెలిపారు. మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే కార్యక్రమంలో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సులను కొనుగోలు చేసి అద్దె చెల్లిస్తున్నారని, పెట్రోల్ బంక్ లను, సోలార్ పవర్ యూనిట్లను మంజూరు చేయడం జరుగుతున్నదని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకానికి 8 వేల కోట్లతో పథకాన్ని ప్రారంభించడం జరుగుతున్నదని తెలిపారు. రాష్ట్రంలో పిల్లలు పక్కదారి పట్టకుండా భద్రంగా చూసుకోవాలని, గంజాయి వంటి మత్తు పదార్థాల వైపు వెళ్లకుండా చూడాలని మహిళలకు తెలిపారు. బాన్సువాడ శాసన సభ్యులు , ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై అవగాహన కల్పించామని, ప్రతీ నియోజక వర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేయడం జరుగుతున్నదని తెలిపారు. మంజూరు అయిన లబ్ధిదారులు త్వరగా ఇల్లు నిర్మించుకోవాలని తెలిపారు. బీర్కూర్ మండలంలో 370, నసురుల్లాబాద్ మండలంలో 374 మందికి ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకం ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు వెంటనే నిర్మించుకొని దశల వారీగా 5 లక్షలు పొందాలని తెలిపారు. నిరుపేద మహిళలకు ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఇండ్ల నిర్మాణానికి కావలసిన స్టీల్, సిమెంట్ ముడిసరుకు మండల ధరల నియంత్రణ కమిటీలను వేయడం జరిగిందని, ఇసుక ఉచితంగా పొందవచ్చని కాని రవాణా, లేబర్ ఖర్చులు లబ్ధిదారుడు చెల్లించాలని అన్నారు. అనంతరం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం మంజూరు పత్రాలను మంత్రి అందజేశారు. ఈ సమావేశంలో ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజ్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రజానాయకుడు ప్రత్తిపాటికి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల యోగక్షేమాలే ముఖ్యం : కూటమి నేతలు



పట్టణంలోని ప్రత్తిపాటి గార్డెన్స్ లో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటైన నియోజకవర్గస్థాయి 35వ కంటివైద్య శిబిరంనిర్వహణను పర్యవేక్షించిన కూటమినేతలు 10వేలమందికి భోజన ఏర్పాట్లు చేసి, దగ్గరుండి రోగులకు వైద్యసేవలు అందేలా చూసిన నేతలు, ప్రత్తిపాటి అభిమానులు శిబిరంలో 6వేలమందికి కంటిపరీక్షలు చేసిన పెదకాకాని శంకర నేత్రవైద్యశాల వైద్యులు, వైద్యసిబ్బంది











**చిలకలూరిపేట మే 29 (అఖండ భూమి న్యూస్):** పదవులు, హోదాల కంటే తనను నమ్ముకున్నప్రజల యోగక్షేమాలు, వారి సుఖసంతోషాలే మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుకి ఎంతో ముఖ్యమని, ఆయన ప్రతి పని, ప్రతి ఆలోచన ప్రజల మేలుని దృష్టిలో పెట్టుకొనే చేస్తారని చిలకలూరిపేట నియోజకవర్గ కూటమి నేతలు కొనియాడారు. మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం స్థానిక ప్రత్తిపాటి గార్డెన్స్ లో ప్రత్తిపాటి ఫౌండేషన్ నియోజకవర్గస్థాయి 35వ ఉచిత కంటివైద్యశిబిరం ఏర్పాటుచేశారు. ప్రత్తిపాటి పుట్టినరోజు సందర్భంగా స్థానిక జీ.సీయూత్, ఉపేంద్రరావులు తీసుకొచ్చిన రెండు భారీ కేక్ లను నేతలు కట్ చేసి, రోగులకు, వైద్యసిబ్బందికి పంచి పెట్టారు.

**శిబిరం ప్రారంభించాక కూటమినేతలు మీడియాతో మాట్లాడుతూ...**

ఎమ్మెల్యే ప్రత్తిపాటి గత 34 ఏళ్లుగా ప్రజలకు నేత్రసంబంధిత సమస్యలకు ఉచితంగా వైద్యసేవలు అందిస్తున్నారన్నారు. ఆయన మహానాడు కార్యకలాపాల్లో నిమగ్నమై ఉన్నప్పటికీ, తన పుట్టినరోజు సందర్భంగా గతంలో మాదిరే 35వ ఉచిత కంటివైద్యశిబిరం ఏర్పాటు ఆలోచనను వెంటనే ఆచరణలో పెట్టారని నేతలు చెప్పారు. ప్రజలపై ఆయనకున్న అభిమానం.. నిబద్ధతకు ఇదే నిదర్శనమని, ఆయన ఎక్కడున్నా తన నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల యోగక్షేమాల గురించే ఆలోచిస్తారని కూటమినేతలు తెలిపారు.

రోగులకు అన్నదానం ఏర్పాటుచేసి, దగ్గరుండి వైద్యసేలు అందేలా చూసిన నేతలు, ప్రత్తిపాటి అభిమానులు

కంటివైద్య శిబిరంలో పాల్గొన్న కూటమినేతలు, ప్రత్తిపాటి అభిమానులు దగ్గరుండి అన్నీ ఏర్పాట్లు చేశారు. రోగులకు, వైద్యులు..వైద్యసిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వయంగా దగ్గరుండి పర్యవేక్షించారు. వైద్యశిబిరం ఏర్పాటుపై పార్టీశ్రేణులు, ప్రత్తిపాటి అభిమానులు, రెండువారాల ముందునుంచే నియోజకవర్గంతో పాటు, చుట్టుపక్కల నియోజకవర్గాల్లో భారీస్థాయిలో ప్రచారం నిర్వహించారు. ఉదయం 7 గంటలకే కంటిసంబంధిత సమస్యలతో బాధపడేవారు శిబిరానికి వేలాదిగా తరలివచ్చారు. ప్రత్తిపాటి జన్మదినం సందర్భంగా అక్కడే అన్నదానం నిర్వహించిన కూటమినేతలు, ఆయన అభిమానులు, రోగుల కడుపునింపారు. శిబిరాన్ని ప్రముఖ వైద్యులు కొమ్మినేని వీరశంకరావు (కొమ్మినేని నర్సింగ్ హోమ్), టీడీపీ రాష్ట్ర వైద్యవిభాగం కార్యదర్శి డాక్టర్ ముప్పాళ్ల హనుమంతరావు (జానకీ దేవి నర్సింగ్ హోమ్). జిల్లా వైద్యవిభాగం ప్రధాన కార్యదర్శి డాక్టర్ చేపలమడుగు రామకృష్ణ (ఆర్.కే.హాస్పిటల్స్) లు ప్రారంభించారు.

**శుక్ల పరీక్షలు.. నీటికాసులు..పొరలను పరీక్షలు నిర్వహించిన 'శంకర' వైద్యులు**

శిబిరంలో పాల్గొన్న కంటి వైద్యులు, వైద్యసిబ్బంది ఉదయం 7 గంటలకే రోగుల్ని చూడటం ప్రారంభించారు. మధ్యాహ్ననికే దాదాపు 1500మందికి శుక్లపరీక్షలు నిర్వహించారు. మిగిలిన వారికి సాయంత్రంలోపు పూర్తిచేశారు. శుక్ల పరీక్షలతో పాటు, నీటికాసులు.. పొరతో బాధపడేవారిని పరీక్షించారు. వారు ఎప్పుడు కాకానిలోని తమ ప్రధాన ఆసుపత్రి రావాలో ఎప్పుడు ఆపరేషన్లు చేస్తామో వివరించి, కేస్ షీట్స్ పై వివరాలు నమోదుచేశారు. శంకట కంటి ఆసుపత్రి ప్రముఖ వైద్యులు డాక్టర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రోగుల్ని పరీక్షించిన వైద్యబృందంలో డాక్టర్ మేఘన, డాక్టర్ శివానీ, డాక్టర్ రమ్య, డాక్టర్ నళిన్, ఆప్తోమెట్రిక్స్, నర్సులు తమ సేవలు అందించారు. శిబిరానికి వచ్చేవారికి తగుసూచనలు చేస్తూ, తోపులాటలు లేకుండా చూడటానికి 90మంది పోలీస్ సిబ్బంది శిబిరం ముగిసేవరకు తమసేవలు అందించారు. స్థానిక జీ.సీయూత్ సభ్యులు పోలీస్ వారికి సహకరించారు. నేత్ర శిబిరంలో నియోజకవర్గ జనసేన కన్వీనర్ తోట రాజారమేశ్, బీజేపీ కన్వీనర్ తాటిపర్తి జయరాం రెడ్డి, ఏ.ఎం.సీ మాజీ చైర్మన్ నెల్లూరి సదాశివరావు, మున్సిపల్ చైర్మన్ రఫాని, టీడీపీ మండల అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్, కామినేని సాయిబాబు, మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బేరింగ్ మౌలాలి, షేక్ అజారుద్దీన్, ప్రముఖ న్యాయవాది బ్రహ్మనందం, బీసీ సెల్ అధ్యక్షులు పుల్లారావు, శిబిరం పర్యవేక్షకులు కంచర్ల శ్రీనివాసరావు, మద్దూరి వీరారెడ్డి, నాగభైరవ ఆంజనేయులు, తుపాకుల అప్పారావు, దగ్గుమల్లి సాంబశివరావు, అబ్దుల్ మజీద్, జీ.సీ యూత్ కరిముల్లా, మస్తాన్ వలి, జరీనా సుల్తానా, గోరంట్ల శింగరకొండ, మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

# చొప్పెల్లలో ఘనంగా జరుగుచున్న శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు







**ఆలమూరు, మే 29 (అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలంలోని చొప్పెల్ల గ్రామ దేవత శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి నూతన ఆలయ, విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు గురువారం నిర్వాహక కమిటీ ఆధ్వర్యంలో హోమ కార్యక్రమాలు ఘనంగా జరుగుచున్నవి. మూడవరోజైన గురువారం ఉదయం గణపతి పూజాది మార్జనలు, మూలమంత్ర జపములు,బింబశుద్ధి, పాలాభిషేకం,శాలాబలిహరణ, గ్రామోత్సవం, గ్రామ బలిహరణ.ముఖ్యంగా అమ్మవారి విగ్రహానికి పాలాభిషేకం నిమిత్తం వందలాది మంది మహిళలు,పురుషులు పాల్గొని వందలాది లీటర్ల పాలతో అమ్మవారి విగ్రహానికి భక్తిశ్రద్ధలతో పాలాభిషేకం చేసారు.అలాగే సాయంత్రం అమ్మవారి విగ్రహంతో వందలాది మంది భక్తులు పాల్గొన్న గ్రామోత్సవం అత్యంత ఘనంగా జరిగినది.అలాగే హోమశాలలో ధాన్యాదివాసము, ధాన్యాదివాసాంగ హోమములు,సాయమౌపాసన బలిహరణ అనంతరం నీరాజన మంత్రపుష్పములు అనంతరం పూజలో కూర్చున్న దంపతులకు తీర్థప్రసాదములు ఇచ్చినారు.ఈ సందర్భంగా ఆలయ పునః నిర్మాణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఎన్నో శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ ఆలయాన్ని గ్రామస్తులు, దాతల సహకారంతో అత్యంత వైభవంగా నిర్మించిన నూతన ఆలయం, శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కోసం సువర్ణ, యంత్ర, బింబ, సింహవాహన, పోతురాజు, బలిపీఠం, శిఖర ప్రతిష్ట మహోత్సవాలు జరుగుచున్నాయన్నారు. మంగళవారం నుండి ఐదు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలు ఈనెల 31 తో ముగుస్తాయని వారు తెలిపారు. ఇందు కోసం శైవాగమ రాజహంస, రత్న బిరుదాంకితులు బ్రహ్మశ్రీ కాళ్ళకూరి కాశీ శేఖర్ బాబు ఆధ్వర్యంలో ప్రతిష్టాచార్య బ్రహ్మశ్రీ కాళ్ళకూరి రవితేజ శర్మ బ్రహ్మత్వంలో ఇతర శైవాగమ పండితులచే ఈ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాల కోసం విశిష్ట పూజాదికాలు జరిపిస్తున్నట్లు వారు తెలిపారు. ఈనెల 31న అమ్మవారి విగ్రహ ప్రతిష్ట అనంతరం అతి భారీ అన్న సమారాధనతో పాటుగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు, అందరూ ఆహ్వానితులే అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చొప్పెల్ల శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

అఖండ భూమి
శుక్రవారం 30-05-2025

# చంద్రబాబు సంకల్పబలానికి దైవానుగ్రహం తోడైతే రాష్ట్రరూపురేఖలే మారిపోతాయి : మాజీమంత్రి ప్రత్తిపాటి

పుట్టిన రోజు నాడు తిరుమల సహా ప్రముఖ దేవాలయాల్ని సందర్శించిన

రాష్ట్రప్రగతి, ప్రజల సంక్షేమాన్నికాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీమంత్రి





**చిలకలూరిపేట మే 29 (అఖండ భూమి న్యూస్):** అవినీతిపరులు, అరాచకశక్తుల విధ్వంసంతో దెబ్బతిన్న రాష్ట్రపునర్నిర్మాణం కోసం తీవ్రంగా శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పబలానికి దైవానుగ్రహం లభించాలని కోరుకుంటున్నట్లు మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. తన జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ప్రత్తిపాటి, సాయంత్రం తిరుచానూరు పద్మావతి అమ్మవారిని, శ్రీకాళహస్తిలోని వాయులింగేశ్వరుని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆలయాల వెలుపల మీడియాతో మాట్లాడారు. కడప మహానాడు కనీవినీ ఎరుగని విధంగా భారీస్థాయిలో విజయవంతమైందని, అందుకు కారకులైన ప్రతి ఒక్కరికి పేరుపేరునా అభినందనలు తెలియచేస్తున్నానన్నారు. పార్టీ శ్రేణులు, కార్యకర్తలు కదనోత్సాహంతో ప్రభుత్వ విజయాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని, అప్పుడే కపటనాటకాలు ఆడే జగన్ దుష్ప్రచారాన్ని కట్టడి చేయవచ్చని ప్రత్తిపాటి సూచించారు. ముఖ్యమంత్రి కష్టాన్ని, లోకేశ్ పనితీరుని ప్రజలు గుర్తించారని, వారిలో కూటమి ప్రభుత్వం.. చంద్రబాబుపై విశ్వాసం, నమ్మకం, అభిమానం పెరగడం చూసి ఓర్వలేని స్వార్థపరులే విషప్రచారంతో పబ్బం గడుపుకునే ప్రయత్నం చేస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు. తన మనోభీష్టంతో పాటు, నవ్యాంధ్ర ప్రగతి.. ప్రజల శ్రేయస్సు, రాష్ట్ర రైతాంగానికి మేలు జరగాలని దేవతామూర్తుల్ని వేడుకున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు రెండు దేవాలయాల్లోనూ ఆలయ సిబ్బంది ప్రత్తిపాటిని నిబంధనల ప్రకారం గౌరవ మర్యాదలతో ఆహ్వానించి, దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం అర్చకులు ప్రత్తిపాటిని ప్రత్యేక ఆశీర్వచనాలు వేదమంత్రాలతో దీవించారు. ప్రత్తిపాటి వెంట టీడీపీ నాయకులు కందుల రమణ, గంగా శ్రీనివాసరావు, గట్టినేని రమేష్, తుబాటి శ్రీహరి, గట్టినేని విజయ్ సాయి, పిల్లి కోటి, గంగన్న పాలెం చందు, పసుమారు జానీ, బేరింగ్ నాగూర్, వజ్జా సింగయ్య, షేక్ ఖాజా, జయరాజ్ బషీర్, తదితరులున్నారు.

# పదవీకాంక్ష కంటే ప్రజల బాగోగులే ప్రత్తిపాటికి ముఖ్యం : టీ.ఎన్.ఎస్.ఎఫ్, నేత గట్టినేని సాయి

తిరుపతిలో ప్రత్తిపాటి జన్మదిన వేడుకల్ని ఘనంగా నిర్వహించిన టీడీపీ, టీ.ఎన్.ఎస్.ఎఫ్ నేతలు





**చిలకలూరిపేట మే 29 (అఖండ భూమి న్యూస్):** ప్రజల బాగోగులే ప్రత్తిపాటికి ముఖ్యమని, నియోజకవర్గాన్ని ఎలా అభివృద్ధి చేయాలి.. ఏం చేస్తే తనప్రాంత ప్రజలు సంతోషంగా ఉంటారన్న ఆలోచనలుతప్ప ప్రత్తిపాటికి ఎలాంటి పదవీ కాంక్ష ఉండదని నియోజకవర్గ టీ.ఎన్.ఎస్.ఎఫ్ అధ్యక్షుడు గట్టినేని విజయ్ సాయి తెలిపారు. గురువారం నియోజకవర్గ టీ.ఎన్.ఎస్.ఎఫ్ విభాగంలో తిరుపతిలో ప్రత్తిపాటి పుల్లారావు జన్మదిన వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. మాజీమంత్రి ప్రత్తిపాటి వేంకటేశ్వరుని దర్శనానికి వెళ్లారని తెలుసుకున్న టీ.ఎన్.ఎస్.ఎఫ్ నేతలు నేరుగా తిరుపతి వెళ్లి అక్కడే ఆయన సమక్షంలోనే ఘనంగా పుట్టినరోజు వేడుక నిర్వహించారు. ప్రత్యేకంగా తయారు చేయించిన కేక్ ను ప్రత్తిపాటితో కట్ చేయించిన టీ.ఎన్.ఎస్.ఎఫ్ నేతలు ఆయనకు తినిపించి తమ ఆనందాన్ని ఆయనతో పంచుకున్నారు. అనంతరం ప్రత్తిపాటిని పూలమాలలతో సన్మానించిన టీ.ఎన్.ఎస్.ఎఫ్ నేతలు ఆయన ఆశీర్వాదం తీసుకొని అక్కడినుంచి వెనుదిరిగారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మల్లెల రాజేశ్ నాయుడు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల రమణ, టీడీపీ నేతలు గంగా శ్రీనివాసరావు, గట్టినేని రమేశ్, తూబాటి శ్రీహరి, పిల్లి కోటి , పసుమారు జానీ, కోటపాటి అనిల్, జవ్వాజి హర్ష , పొన్నం శివ, బేరింగ్ నాగూర్, గంగన్నపాలెం చందు, షేక్ జానీ, చందు, తెలుగుయువత నాయకులు పాల్గొన్నారు.

# ప్రగతి చక్రం...పల్లెకు దూరం



**రొళ్ల, మే 29 (అఖండ భూమి న్యూస్):** ఆర్టీసీ బస్సు సౌకర్యం లేకపోవడంతో గ్రామీణ ప్రాంత ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు.ముఖ్యగా రొళ్ల మండలంలోనీ పలు గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు. ప్రభుత్వం మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ పథకం ఆగస్టు నుంచి ప్రవేశపెట్ట బోతుండడంతో తమ గ్రామాలకు బస్సు సదుపాయం కల్పించాలని మండలంలోని ఎం రాయపురం,సోమగట్ట, హున్నే కుంట,బిజీ హళ్లి, జీర్గేపల్లి,బంద్రేపల్లి,గుడ్డ గురికి ,తదితర గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో సైతం ప్రభుత్వం తారు రోడ్లు, బస్సు షెల్టర్లు నిర్మిస్తున్నప్పటికీ బస్సు సౌకర్యం లేకపోవడంతో నిరుపయోగంగా మారుతున్నాయి.ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి మండలంలోని అని గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. మండలంలో పలు గ్రామాలలో తారురోడ్డు ఉన్నప్పటికీ చాలా ఏళ్లుగా బస్సు సదుపాయం లేకపోవడంతో ముఖ్యంగా రాత్రి సమయంలో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. రద్దు చేసిన బస్సులను పునరుద్ధరించాలి. మడకశిర డిపోలో పలు బస్సులను కరోనా సమయంలో రద్దు చేశారు. ఈ రద్దు చేసిన బస్సు సర్వీసులను పునరు ద్ధరించాలని పలుమార్లు ఆర్టీసీ అధికారులకు ప్రయాణికులు వినతులు అందించారు.అధికారులు వినతులు స్వీకరించారే తప్ప ఇంతవరకు గ్రామాలకు బస్సు సౌకర్యం మాత్రం కల్పించలేదు. విద్యార్థులకు బస్సు పాసులు మంజూరు చేశారేకానీ, అందుకు తగినట్లు బస్సులు నడపడం లేదంటున్నారు. జూన్ నెలలో కళాశాల పాఠశాలలు ప్రారంభం కావడంతో విద్యార్థులు కళాశాలలు, పాఠశాలలకు సకాలంలో రాలేక ఇబ్బందులు నేల్కొంది. సరైన రవాణా సౌకర్యం లేక చాలా మంది విద్యార్థులు చదువులు మానేసే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారుల స్పందించి గ్రామాల్లో బస్సు సౌకర్యం కల్పించాలని ప్రజలు విద్యార్థులు కోరుతున్నారు.

# శిథిలావస్థలో సూర్యారావుపేట కాలువ వంతెన





**ఆలమూరు, మే 29 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని చింతలూరు నుండి సూర్యారావుపేట వెళ్లే ఆర్ అండ్ బి రహదారిలో ఉన్న ప్రధాన కాలువపై ఉన్న వంతెన ఇటీవల ఓఎన్జిసి కార్యకలాపాలతో శిధిలావస్థకు చేరుకుంది. సుమారు 1000 మంది ఓటర్లు ఉన్న ఈ గ్రామానికి ఇదే ప్రధాన రహదారిగా ఉంది. ఈ మార్గం ద్వారానే నిత్యం గ్రామస్తులంతా ప్రయాణిస్తూ వారి వారి పనులు ముగించుకొంటూ ఉంటారు. ఈ క్రమంలో ఓఎన్జిసి కార్యకలాపాలకు శిథిలావస్థకు చేరిన ఆ వంతెన మీదుగా ప్రయాణం సాగించాలంటే వారంతా భయందోళనకు గురవుతున్నారు. దీనిపై ఆ గ్రామస్తులు ఓఎన్జిసి కి పలుమార్లు విజ్ఞప్తి చేసిన పట్టించుకున్న దాఖలాలు లేవని వారు ఆవేదన చెందుతున్నారు. ఇకనైనా పాలకులు స్పందించి ఆ వంతెనను వెంటనే పునర్నిర్మించాలని గ్రామస్తులు ముక్తకంఠంగా కోరుచున్నారు. నిత్యం ఏదో ఒక సమయంలో ఓఎన్జిసికి చెందిన భారీ వాహనాలు రిగ్గు వద్దకు వెళ్లి రావడం జరుగుతూనే ఉండడంతో వంతెన ఎప్పుడు కూలిపోతుందోనన్న భయాందోళనకు గ్రామస్తులు గురవుతున్నారు. ఇకనైనా ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి వంతెనను వేగవంతంగా నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# చిలకలూరిపేట అభివృద్ధికి శాశ్వత చిరునామ ప్రత్తిపాటి

మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలి, ప్రజా సేవలో సుదీర్ఘ కాలం ఉండాలి

మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి



**చిలకలూరిపేట మే 29 (అఖండ భూమి న్యూస్):** చిలకలూరిపేట నియోజకవర్గ అభివృద్ధికి శాశ్వత చిరునామాగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు నిలిచారని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. మాజీ మంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుకు గురువారం ఆయన జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. "దేవుడు మీకు మంచి ఆరోగ్యం, సంతోషం, దీరాయుషు ఇవ్వాలని. మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలని, ప్రజా సేవలో సుదీర్ఘ కాలం ఉండాలని" ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.

**సంవత్సర కాలంలోనే పట్టాలెక్కిన అభివృద్ధి...**

ప్రజలకు మంచి చేయాలన్న సంకల్పం, దాన్ని నెరవేర్చే చిత్తశుద్ధి ఉంటే ఏ నాయకుడైనా ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేస్తాడన్నది చరిత్ర చెబుతున్న నిజమని, అనునిత్యం ప్రజల్లో ఉంటూ, వారి సమస్యల సాధనకోసం పాటుపడుతున్న వ్యక్తి మాజీ మంత్రి , ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుని బాలాజి చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటై మరి కొన్ని రోజుల్లో ఏడాది పూర్తి అవుతున్న తరుణంలో అతి ఈ స్వల్ప సమయంలోనే చిలకలూరిపేట నియోజకవర్గంలో ప్రత్తిపాటి పుల్లారావు తనదైన ముద్ర వేసుకున్నారని వెల్లడించారు. గతంలో తన హయాంలో కొనసాగి మధ్యలో వైసీపీ హయాంలో నిలిచిన అభివృద్ధిని పట్టాలు ఎక్కించటానికి సిద్ధమయ్యారన్నారు. ఎన్నుకున్న ప్రజలకు మంచి చేయలన్న చిత్తశుద్ది ఉన్నపుడు, లక్ష్యశుద్ది ఉన్నపుడు, సంకల్పశుద్ధి ఉన్నపుడు అభివృద్ధి పరుగులు పెడుతుందో అన్న విషయానికి ప్రత్తిపాటి నిదర్శనంగా నిలుస్తరన్నారు. అధికారంలోకి ప్రత్తిపాటి వచ్చి సంవత్సర కాలంలోనే ఎన్నో అపరిష్కృత సమస్యలకు పరిష్కారం చూపారని వివరించారు.

**గత ఐదేళ్ల పాటు నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యం.**

గత ఐదేళ్ల పాలన కాలంలో ఏ ఒక్క చిన్న సమస్య పరిష్కారానికి నోచుకోలేదు. సమస్య ఎవరికి చెప్పుకోవాలో తెలియక ప్రజలు సతమతమయ్యారని గుర్తు చేశారు. వీధి దీపాలు, కాల్వల్లో పూడిక, ఆక్రమణలు, తాగునీటి సమస్య ఇలా ప్రజల సమస్యలను పెడచెవిన పెట్టారని. తమ ఖర్మ ఇంతే అని ప్రజలు అష్టకష్టాలు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పట్లో అధికారంలో ఉన్న కొంతమంది మాత్రం ప్రజా సమస్యలు గాలికి వదిలి దీపం ఉండగానే చక్కబెట్టుకోవాలన్న కాంక్షతో ధనార్జనకు పాల్పడ్డారని, పొలాలు ఆక్రమించారని, రైతుల పేరుతో డబ్బులు కొల్లగొట్టారని, మట్టిని అమ్ముకున్నారని విమర్శించారు. రియల్ ఎస్టేట్ పేరుతో నిబంధనలను కాలరాసి పంట పొలాలను, పంట కాల్వలను ధ్వంసం చేసి, పేదల భూములను కొల్లగొట్టి, గ్రానైట్ పరిశ్రమలు ఏర్పాటు చేసుకున్నారని ఆరోపించారు. చివరాఖరుకు చిలకలూరిపేట నియోజకవర్గాన్ని, ప్రజలను గాలికి వదిలి గుంటూరుకు మకాం మారిస్తే, ఓటేసిన ప్రజలు ఎన్నికలు ఎప్పుడు వస్తాయా అని ఎదురు చూసి తగిన బుద్ది చెప్పారని వెల్లడించారు. రానున్న రోజుల్లో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో చిలకలూరిపేట నియోజకవర్గం రాష్ట్రంలో ముందంజలో ఉండాలని ఆకాంక్షించారు.

# జ్వాలాపురం శ్రీకాంత్ వ్యాఖ్యలను ఖండించిన టిడిపి జిల్లా కార్యదర్శి



**రొళ్ల, మే 29 (అఖండ భూమి న్యూస్):** వైసీపీ నేత జ్వాలాపురం శ్రీకాంత్ వ్యాఖ్యలను మాజీ డిఎల్ఓ ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ బ్రాహ్మణ హితషీ టీడీపి జిల్లా కార్యదర్శి రవి భూషణ్ ఖండించారు. గురువారం స్థానిక విలేకరులతో రవి భూషణ్ మాట్లాడారు.ముఖ్యమంత్రి చంద్రబాబు బ్రాహ్మణుల సంక్షేమ%శీ% కోసం 2014-19 మధ్య నేడు కూటమి ప్రభుత్వం లోను ఏర్పాటు చేసిన బ్రహ్మణ సంక్షేమ సంస్థ బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఈ రెండు సంస్థల ద్వారా అమలు చేసిన పలు పథకాలను వైసిపి రద్దు చేసి ఈ సంస్థ లను పూర్తిగా నిర్వీర్యం చేసి బ్రహ్మణ జాతికి తీరని ద్రోహం చేసిన వైసీపీ ప్రభుత్వ పిచ్చి చేష్టలను చూస్తూ గంగిరెద్దు లా తలలు ఊపి సాటి బ్రాహ్మణ జాతికి తీవ్రమైన ద్రోహం చేసిన జ్వాలాపురం శ్రీకాంత్ లాంటి వైసీపీ బ్రహ్మణ నేతల కు బ్రహ్మణ సంక్షేమానికి చిత్త శుద్ధితో కట్టుబడి వున్న తెలుగుదేశం పార్టీ నీ కానీ....మా అధినేత చంద్రబాబు నాయుడును కానీ,బ్రాహ్మణ సాధికార సమితి నేత బుచ్చి రాంప్రసాద్ కాని మరి ఏ ఇతర టీడీపీ బ్రహ్మణ నేతలను కానీ విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. వైసీపీ పార్టీలో మాజీ బ్రహ్మణ శాసన సభ్యులు నాడు మీ పదవుల కోసమే మీ నాయకుడు నాడు 2019-24 మధ్య బ్రహ్మణ కార్పొరేషన్ మరియు బ్రహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లను పూర్తి గా నిర్వీర్యం చేసినపుడు మీరు నోరు మేదప్ప కుండా తల ఊపి సాటి బ్రాహ్మణ జాతి కి మీరు ద్రోహం చేసింది నిజం కదా..? నీవు అధికార%శీ% లేని దేవాదాయ ధర్మాదాయ శాఖ సలహాదారు పదవి లో ఉన్నప్పుడు రాష్ట్ర%శీ% లోని పలు విశిష్ట దేవాలయాలలో రథము తగలపడిన సంఘటన, విగ్రహము తల తీసిన ఘటన,విగ్రహాలు చోరీ ఘటన, పలు దేవాలయాలు ధ్వంసము చేసిన ఘటన,మరియు పలువురు అర్చకుల పై మీ పార్టీ నాయకులు చేసిన దాడులు వీటి అన్నింటిని పిచ్చివాడి చేష్టలు గా చిత్రించిన వైసీపీ ప్రభుత్వ వికృత చేష్టలకు నువ్వు నీ పార్టీ మాజీ శాసన సభ్యులు ప్రత్యక్ష సాక్షులు కదా....?నాడు పై అంశాల లో నిందితులను విడిచి పెట్టి...బాధితులను పలు ఇబ్బందులకు గురిచేసినప్పుడు బ్రహ్మణ జాతి కి మీరు చేసిన ద్రోహ%శీ% మర్చిపోయారా.....వీటికి సమాధానం చెప్పే దమ్ము మీకు ఉందా అని ప్రశ్నించారు.మీ ప్రభుత్వ కాలంలో ఆర్థిక విధ్వంసానికి గురి అయిన ఈ రాష్ట్రంలో ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఉన్నప్పటికీ ఎన్నికల మ్యానిఫ్యాస్టోలో ఇచ్చిన హామీ మేరకు ధూప దీప నైవేద్యం స్కీమ్ క్రింద అర్చకులకి రూ.5 వేల నుంచి రూ.10 వేల కు మరియు 10 వేల ఆదాయం ఉన్న వారికి రూ.15 వేల కి పెంచింది. నిరుద్యోగ వేద పండితుల కు నిరుద్యోగ భృతి కింద నెలకు రూ.3 వేల రూపాయలు ప్రకటించి ప్రభుత్వ ఉత్తర్వులు జీవో ఇచ్చి వారి ఖాతాలలో జమచేస్తున్నది మీ కళ్ళకు కనపడడం లేదా ఏ పదవి లేకుండానే ఈ ప్రయోజనాలు బ్రహ్మణ జాతికి సాధించిన నాయకుడు శ్రీ బుచ్చి రాంప్రసాద్ అనే విషయాన్ని మీరు తెలుసుకోవాలన్నారు. జాతి మంచి చెయ్యాలంటే పదవి ముఖ్యం కాదు నా జాతి మంచి చెయ్యాలి అనే మంచి మనస్సు ఉండాలి అటువంటి నాయకుడు మా బుచ్చి రాంప్రసాద్ అంతే కానీ పదవి స్వప్రయోజనాల కోసం స్వంత జాతికి తీరని ద్రోహం చేసినది మీరు మీ పార్టీ అనేది నిజం కాదా అన్నారు. ఎన్ని కుతంత్రాలు చేసినా ఎన్ని డివియేషన్ పాలిటిక్స్ చేసినా....త్వరలో మా చంద్రబాబు నాయకత్వం లోని కూటమి ప్రభుత్వం మళ్ళీ అన్ని పథకాలతో బ్రహ్మణ కార్పొరేషన్ ను పునరుద్ధరిస్తామన్నారు.

# చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందాలని వేంకటేశ్వరుని వేడుకున్నాను : మాజీమంత్రి ప్రత్తిపాటి

అభివృద్ధి, సంక్షేమంలో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలిపే శక్తిని స్వామివారు చంద్రబాబుకు ప్రసాదించాలి

దర్శనానంతరం టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్.నాయుడితో మర్యాదపూర్వకంగా బేటి





**చిలకలూరిపేట మే 29 (అఖండ భూమి న్యూస్):** "రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్న చంద్రబాబునాయుడి ఆశలు, ఆకాంక్షలు నెరవేరాలని, ఆయన నాయకత్వంలోని కూటమిప్రభుత్వంలో నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధి, సంక్షేమంలో దేశంలోనే అగ్రస్థానంలో నిలవాలని కలియుగదైవం వేంకటేశ్వరుని వేడుకున్నట్టు మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. మహానాడు చివరిరోజైన గురువారం ఉదయం ప్రత్తిపాటి తిరుమల శ్రీవారిని దర్శించుకొని, స్వామివారి సేవల్లో పాల్గొన్నారు. దర్శనానంతరం తిరుమల మాడవీధుల్లో ఆయన మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమిప్రభుత్వంలో రాష్ట్రం దినదినాభివృద్ధి చెంది, దేశానికే గర్వకారణంగా నిలవాలని, ఆ దిశగా ఏపీ పురోగతిసాధనకు అవసరమైన శక్తియుక్తుల్ని ముఖ్యమంత్రికి ప్రసాదించాలని స్వామివారిని వేడుకున్నట్టు ప్రత్తిపాటి తెలిపారు. స్వామివారి అనుగ్రహంతోనే పార్టీ పండుగైన మహానాడు అనుకున్నదానికంటే ఎక్కువగా విజయవంతం అయిందని ప్రత్తిపాటి చెప్పారు. మహానాడులో తీర్మానాలన్నీ దిగ్విజయంగా అమలై లోకేశ్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ తిరుగులేని విధంగా ఎదగాలని స్వామిని ప్రార్థించినట్టు ఆయన చెప్పారు. అలానే రైతులకు ఈ సంవత్సరం మంచిజరిగేలా చూడాలని, వారి జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరిసేలా చూడాలని ఆ ఏడుకొండలవాడిని వేడుకున్నట్టు మాజీమంత్రి తెలియచేశారు. మీడియాతో మాట్లాడిన అనంతరం ప్రత్తిపాటి టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్. నాయుడితో ఆయన క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. టీటీడీలో చేపట్టిన సంస్కరణలు, భక్తులకు అందిస్తున్న సేవలు బాగున్నాయన్న ప్రత్తిపాటి బీ.ఆర్.నాయుడిని ప్రత్యేకంగా అభినందించారు. ఆలయ అధికారులు సమన్వయంతో పనిచేసి తిరుమల ప్రతిష్ఠను మరింత పెంచాలని ప్రత్తిపాటి సూచించారు. ప్రత్తిపాటి జన్మదినమని తెలుసుకొన్న బీ.ఆర్.నాయుడు మాజీమంత్రిని ప్రత్యేకంగా సన్మానించి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేశారు.. తిరుమల స్వామివారి దర్శనానికి వెళ్లిన ప్రత్తిపాటి వెంట కందుల రమణ, గంగా శ్రీనివాసరావు, గట్టినేని రమేష్, సాంబశివరావు తదితరులున్నారు.

# ప్రైవేట్ సర్వేర్ పెత్తనం.. రెవిన్యూ యంత్రాంగం దాసోహం



అనధికార విధులు లక్షలాది రూపాయలు వసూళ్లు

ఇష్టానుసారంగా సర్వేలు

చోద్యం చూస్తున్న రెవిన్యూ అధికారులు

**గుడిబండ, మే 29 (అఖండ భూమి న్యూస్):** గుడిబండ మండలంలో ఓ ప్రైవేట్ సర్వేయర్ వ్యవహరిస్తున్న తీరు సర్వోత్తరా విమర్శలకు దారితీస్తుంది. గుడిబండ రెవిన్యూ కార్యాలయంలో 2015 వ సంవత్సరంలో కాంట్రాక్ట్ పద్ధతులు ఒక ప్రైవేటు వ్యక్తిని సర్వేయర్ గా ప్రభుత్వం నియమించింది. సదరు ప్రైవేట్ సర్వేయర్ అనతి కాలంలోనే తనకున్న పలుకుబడి అతి తెలివితేటలతో మండల రెవెన్యూ కార్యాలయం మొత్తాన్ని తన గుప్పిట్లో పెట్టుకుని మండల స్థాయి అధికారులను శాసించే స్థాయికి దిగాడు.దీనిని ఆసరాగా చేసుకొన్న సదరు ప్రైవేట్ సర్వేయర్ తినేవాడికి ఏదైతేనేమి అన్న చందంగా మండలంలోని గ్రామ పంచాయతీలో అనధికారికంగా సర్వే లు చేస్తూ ఎవరు ఎక్కువ మొత్తంలో డబ్బులు ఇస్తే వారికి అనుకూలంగా సర్వే రిపోర్ట్. స్కెచ్ లు తయారుచేసి తనకు అనుకూలంగా ఉన్నవారి పేరిట సబ్ డివిజన్లు సైతం చేయడంతో అర్హులను ఎంతోమంది రైతులు ప్రతిరోజు మండలంలో రెవెన్యూ కార్యాలయం చుట్టూ కాళ్లరీగా తిరుగుతున్నారు.ఈ ప్రైవేట్ సర్వే గడువు 2019 తో ముగిసింది అయినప్పటికీ ఇతను ఎవరిని లెక్క చేయకుండా కార్యాలయంలో తిష్ట వేసి కొంతమంది అధికారులను వీఆర్వోలను తన చెప్పు చేతుల్లో ఉంచుకొని అమాయక ప్రజల అవసరాన్ని అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని అనధికారికంగా సర్వేలు చేస్తూ రైతుల నుండి లక్షలాది రూపాయలు అక్రమంగా వసూలు చేస్తున్నాడని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. తలా పాపం తిలా పిడికెడు అన్న చందంగా ఇతను చేసే అవినీతి అక్రమాల్లో కొంతమంది రెవెన్యూ అధికారులు సిబ్బంది సైతం తమకు వచ్చిన మామూలు తీసుకొని పరోక్షంగా ఇతనికి సహకరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.మండలంలోని ప్రధానంగా గుణే మోరబాగల్,మోరబాగల్,గుడిబండ జమ్మలబండ రాళ్లపల్లి ముత్తుకూరు మండలపల్లి తదితర గ్రామపంచాయతీలో అధికంగా సర్వేలు చేసి లక్షలాది రూపాయలు వసూలు చేసి సబ్ డివిజన్లు సైతం చేసినట్లు ఆయా పంచాయతీ రైతులు తెలుపుతున్నారు. ఇదిలా ఉండగా మండలంలోని గుణేమోరబాగల్,



పంచాయతీలోని ఒక గ్రామంలో వివాదాస్పద భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించడానికి డి ఐ ఎస్ ఓ నరేంద్రబాబు వచ్చిన సందర్భంలో కూడా బుధవారం మండల సర్వేయర్ తో పాటు సదరు ప్రైవేట్ సర్వేయర్ హాల్ చల్ చేయడం అత్యంత గమనహర్హం మండల సర్వేయర్ కూడా సదరు ప్రైవేట్ సర్వేయర్ కు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని బలమైన ఆరోపణలు ఉన్నాయి. మండలంలోని అన్ని గ్రామపంచాయతీ పరిధిలో గ్రామాల్లో ప్రైవేట్ సర్వేలు చేస్తుండడం సబ్ డివిజన్లను చేస్తుండడం పట్ల ఆయా గ్రామ సచివాలయంలో పనిచేసే రెగ్యులర్ సర్వేయర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తుండడంతో పాటు ఇటీవల మండల్ తహసిల్దార్ కూడా ఫిర్యాదు చేసినట్లు సమాచారం.పెనుగొండలోని ఆర్డీవో కార్యాలయంలో కూడా తనకు అనుకూలంగా ఉన్నవారి పేరిట రికార్డులను సబ్ డివిజన్లను చేస్తున్నట్లు రైతులు వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి చల్లని కుటుంబాల్లో అన్నదమ్ముల మధ్య చిచ్చులు పెట్టుతూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ప్రైవేట్ సర్వేయర్ పై కఠినమైన చర్యలు తీసుకొని మండలంలోని రైతులు కోరుతున్నారు.

# ప్రత్తిపాటి పుట్టినరోజు సందర్భంగా పారిశుద్ధ కార్మికులకు బట్టలు పంపిణీ





**చిలకలూరిపేట మే 29 (అఖండ భూమి న్యూస్):** మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు జన్మదినాన్ని పురస్కరించుకొని, పురపాలక సంఘం పరిధిలోని పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాల పంపిణీ కార్యక్రమం ప్రత్తిపాటి పుల్లారావు సేవా దృక్పథానికి నిదర్శనంగా నిలుస్తోంది. ముఖ్యంగా ప్రజా ఆరోగ్యం సమాజ శ్రేయస్సు పరిసరాల పరిశుభ్రత కోసం, నిరంతరం శ్రమించే పారిశుద్ధ్య కార్మికుల పట్ల వారి సంక్షేమం కోసం ఆయన నిబద్ధతను ఇది చాటిచెబుతుంది.వారి కష్టానికి గుర్తింపుగా, గౌరవ సూచకంగా ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని వారికి నూతన వస్త్రాల పంపిణీ నీ మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మునిసిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు అధ్యక్షత వహించారు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నెల్లూరి సదాశివరావు కూటమి నాయకుల పాల్గొని మాట్లాడుతూ, మనందరి ప్రియతమ నాయకుడు మాజీమంత్రి స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చిలకలూరిపేట శాసన సభకు ఎన్నికైన నాటినుండి నేటి వరకు నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ఆయన జన్మదినం సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. సమాజానికి సేవ చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను గౌరవించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమానికి పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హాజరై ప్రత్తిపాటి పుల్లారావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమం ద్వారా పారిశుద్ధ్య కార్మికులకు ఎంతో కొంత సహాయాన్ని అందిస్తుందని, వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో,జనసేన సమన్వయకర్త తోట రాజా రమేష్,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జవ్వాజి మదన్మోహన్.. ఎడ్లపాడు మండల అధ్యక్షులు కామినేని సాయిబాబా. టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి.మునిసిపల్ కౌన్సిలర్లు. బేరింగ్ మౌలాలి. టిడిపి రాష్ట్ర నాయకులు దగ్గు ముల్లి సాంబశివరావు. కక్కెర నాగేశ్వరావు. షేక్ అజహారుద్దీన్. అబ్దుల్ మజీద్. ఆరే మల్లి. రాము. జి సి యూత్ కరీముల్లా. టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు షేక్ జాకిర్.తుపాకుల అప్పారావు. అమర రమాదేవి. మజహారుద్దీన్ . అమర మణి. మహమ్మద్ రఫీ. కేబీ రోడ్డు మస్తాన్ వలి. సయ్యద్ రఫీ. ఎలగాల ఏసుబాబు. తన్నీరు పుల్లారావు. తదితరులు పాల్గొన్నారు

# సైబరాబాద్ పోలీస్ హెచ్ఎమ్డీఏ సంయుక్త సమావేశం



**రంగారెడ్డి మే 29 (అఖండ భూమి న్యూస్):** రానున్న వర్షాకాలం, ట్రాఫిక్ సమస్యలపై సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ డాక్టర్ గజరావు భూపాల్, ఐపీస్ హెచ్ఎమ్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్, హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్, ఐఏఎస్., ఇతర అధికారులు ఈరోజు సైబరాబాద్ సీపీ ఆఫీసులో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు, హెచ్ఎమ్డీఏ అధికారులు పాల్గొని, ముఖ్యంగా ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో వర్షాకాలంలో రవాణా సమస్యలు, ట్రాఫిక్ నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై చర్చించుకున్నారు.

**ఈ సమావేశంలో చర్చించిన ముఖ్య అంశాలు :** ముఖ్యమైన జంక్షన్లలో ట్రాఫిక్ సమస్యలను అధిగమించడానికి అండర్‌పాస్ లు, ఫ్లైవోవర్లు, పాదచారుల కోసం ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలన్నారు. ఓఆరర్ లో ప్రధాన ట్రాఫిక్ బాటిల్‌నెక్ ప్రాంతాలను గుర్తించి, ఆ ప్రాంతాల పరిశీలనకు ఆదేశాలిచ్చారు. నిర్దేశిత ట్రాఫిక్ మేనేజ్మెంట్ వ్యూహాలపై చర్చించారు. పాదచారులు ద్విచక్ర వాహన డ్రైవర్ల రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రత్యేక సర్వీస్ రోడ్లను, ప్రత్యేక పాదచారి మార్గాలను ఏర్పాటు చేయాలన్నారు. ఓ ఆర్ ఆర్ లో ప్రమాదాలు ఎక్కువగా సంభవిస్తున్న బ్లాక్ స్పాట్లను గుర్తించి, తక్షణమే పరిష్కరించాలన్నారు. నార్సింగి రోటరీలు,ఎక్స్ ప్రెస్‌వే వంటి కీలక రహదారులపై సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు.రహదారులు అభివృద్ధి, పాదచారుల నడక మార్గ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నిర్ణయించారు.ట్రాఫిక్ సమస్యకు కారణమయ్యే డ్రైనేజ్ పనులు, రోడ్డు మరమ్మత్తులను తక్షణమే పూర్తి చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో హెచ్ఎమ్డీఏ కార్యదర్శి ఉపేందర్ రెడ్డి, చీఫ్ జనరల్ మేనేజర్ పరమ్ జ్యోతి, హెచ్ఎమ్డీఏ చీఫ్ ఇంజినీర్ రవీందర్, మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఏసీపీ బాలాజీ, శంషాబాద్ ట్రాఫిక్ ఏసీపీ నాగభూషణం, మేడ్చల్ ట్రాఫిక్ ఏసీపీ వెంకట్ రెడ్డి, ఇతర ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్లు, ఇతర హెచ్ఎమ్డీఏ అధికారులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా అడ్మిషన్లు నిర్వహిస్తున్న నారాయణ పాఠశాలను వెంటనే మూసివేయాలి



- పాఠశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి
- జిల్లా విద్యా శాఖ అధికారులు నారాయణ స్కూల్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.
- ఎస్ఎఫ్ఐ, బివిఎం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఛాంబర్ లో ఆందోళన నిర్వహించిన నాయకులు
- అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ ఛాంబర్ మూసివేత

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 29 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలో విద్యాశాఖ నుండి ఎలాంటి అనుమతులు రాకుండానే నారాయణ పాఠశాల అడ్మిషన్లను చేస్తుండడంపై గురువారం ఎస్ ఎఫ్ ఐ, బి వి యం విద్యార్థి సంఘాల నాయకులు పాఠశాలకు వెళ్లి ప్రిన్సిపల్ ఛాంబర్ లో ఆందోళన నిర్వహించారు. సందర్భంగా బీవీఎం రాష్ట్ర కార్యదర్శి జీవియం విఠల్ , ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ముదం అరుణ్ కుమార్ లు మాట్లాడుతూ అనుమతి లేకుండా నడుపుతున్న నారాయణ పాఠశాల ప్రిన్సిపల్ ఛాంబర్ లో ఎస్ఎఫ్ఐ, బి వి యం ఆధ్వర్యంలో ఆందోళన చేయడం జరిగిందన్నారు. అనంతరం ఛాంబర్ ని మూసి వేయడం జరిగిందనీ, నారాయణ పాఠశాలకు ఎలాంటి అనుమతి లేవని జిల్లా విద్యాశాఖ అధికారి ప్రకటించారు. విద్యాశాఖ అధికారి ఉత్తర్వులు సైతం పట్టించుకోకుండా నారాయణ యజమాన్యం ఇష్టానుసారంగా అడ్మిషన్లు చేస్తూ విద్యార్థుల నుండి అడ్మిషన్ పేరుతోనే పుస్తకాల పేరుతోనే పాఠశాల ఫిజుతో వేలాది రూపాలు వసూలు చేస్తున్నారన్నారు. విద్యను వ్యాపారం చేస్తున్నారన్నారు. విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న నారాయణ పాఠశాల పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలలో విద్యార్థులను చేర్పించద్దని విద్యార్థి సంఘాలుగా విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులను కోరుతున్నాం అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు కూడా అనుమతులు లేవని అంటున్నాడు తప్ప ఎలాంటి చర్యలు తీసుకోకుండా వారికి వత్తాసు పలుకుతున్నారన్నారు. వెంటనే జిల్లా విద్యాశాఖ అధికారులు పాఠశాలపై చర్యలు తీసుకోకపోతే పూర్తి బాధ్యత జిల్లా విద్యాశాఖ అధికారులదే అన్నారు. లేకపోతే పాఠశాలపై భౌతిక దాడులు సైతం ఎదుర్కోవాల్సి ఉంటదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బుల్లెట్, స్టాలిన్, మణికంఠ, రాహుల్, హరి, శివ కృష్ణ,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో భద్రతాభావం పెంపొందించడమే పోలీస్? లక్ష్యం

## డిజిపి జితేందర్..




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 29 (అఖండ భూమి న్యూస్):** ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని రాష్ట్ర డీజీపీ జితేందర్ అన్నారు. గురువారం ఆయన కామారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఎస్పీ కార్యాలయానికి వచ్చిన డీజీపీ, మల్టీ జోన్ ఐజీ చంద్రశేఖర్ రెడ్డి ? సీపీ సాయి చైతన్య ఎస్పీ రాజేష్ చంద్ర పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతించారు. అనంతరం కార్యాలయ ఆవరణలో డీజీపీ మొక్క నాటారు. మీటింగ్ హాలులో పోలీస్ అధికారులతో సమీక్ష చేపట్టారు. జిల్లాలో శాంతి భద్రతల నిర్వహణ, ప్రాధాన్యమైన కేసుల నేరాల పరిశీలన, ప్రజలకు అందించిన సేవలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎస్పీ వివరించారు ప్రజల అభిప్రాయాలకు విలువనివ్వాలి అనంతరం డీజీపీ మాట్లాడుతూ.. తాము సురక్షితంగా ఉన్నామన్న భావన కలిగేలా పోలీసింగ్ జరగాలన్నారు. ప్రజల అభిప్రాయాలకు విలువనిచ్చి సమస్యల పరిష్కారంలో చురుకుగా వ్యవహరించాలన్నారు. ప్రతి కేసులో సమర్థమంతమైన, నిష్పక్షపాత దర్యాప్తు జరిపి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు హైవే అథారిటీ రవాణా శాఖ సమన్వయంతో తీసుకుంటున్న చర్యలను ప్రశంసించారు. ప్రాపర్టీ నేరాలకు పాల్పడుతున్న వారిపై గట్టి నిఘా పెట్టాలని సూచించారు. ఈ సమీక్షలో కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, సీపీ కామారెడ్డి సబ్ డివిజన్ ఏఎస్పీ చైతన్య రెడ్డి, అదనపు ఎస్పీ నరసింహారెడ్డి, డీఎస్పీలు శ్రీనివాస్ రావు, విఠల్ రెడ్డి, యాకూబ్ రెడ్డి, ఎస్పీ ఇన్?స్పెక్టర్?, సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# జగన్నాథ గట్టు పై ప్రభుత్వ భూములను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



జగన్నాథ గట్టు పై ఉన్న ప్రభుత్వ భూములను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పరిశీలించారు..







**కర్నూలు రూరల్ మే 29 (అఖండ భూమి న్యూస్):** గురువారం కర్నూలు నగర శివారులోని జగన్నాథగట్టు వద్ద వివిధ సంస్థల ఏర్పాటుకు కేటాయించిన ప్రభుత్వ భూములను, అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జగన్నాథ గట్టు వద్ద టిడ్ కో గృహాలకు, క్లస్టర్ యూనివర్సిటీ కి, ఐఐటీడీఎమ్ కు, ఇతర సంస్థల కోసం కేటాయించిన భూములను పరిశీలించారు. మ్యాపుల ద్వారా వివరాలను అడిగి తెలుసుకున్నారు.. వివిధ సంస్థల ఏర్పాటుకు కేటాయించిన భూములకు సంబంధించి సమగ్రమైన వివరాలతో నివేదిక అందచేయాలని కలెక్టర్ ఆర్డీవో, తహసీల్దార్లు ను ఆదేశించారు.. సిల్వర్ జూబ్లీ క్లస్టర్ యూనివర్సిటీ కి సంబంధించి నిర్మాణ పనులకు పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేసేందుకు నిధుల విడుదల కు చర్యలు తీసుకోవాలని సంబంధిత ఈఈ కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా, మరొక సారి డిఓ లెటర్ సిద్ధం చేసి పంపాలని కలెక్టర్ సిల్వర్ జూబ్లీ క్లస్టర్ ఈఈ ను ఆదేశించారు. అనంతరం కర్నూలు నగర శివారులోని జగన్నాథగట్టు పైన ఉన్న రూపాల సంగమేశ్వర స్వామి ఆలయం , దర్గా లను కలెక్టర్ దర్శించుకొన్నారు. ఇలాంటి టూరిస్ట్ ప్రదేశాలను ప్రజలకు తెలియచేసే విధంగా పెద్ద ఎత్తున పబ్లిసిటీ చేయాలని కలెక్టర్ కర్నూలు ఆర్డీఓ ను ఆదేశించారు.. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్, క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ వెంకటేశ్వర్లు, కల్లూరు తహసిల్దార్ ఆంజనేయులు, కర్నూలు మండల తహసిల్దార్ రమేష్, క్లస్టర్ యూనివర్సిటీ ఈఈ లక్ష్మీ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# బెజ్జోర రాయుడి కాలనీలో రోడ్ల బురదబారిన దుస్థితి





**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మే 29 (అఖండ భూమి న్యూస్):** నిద్రపోతున్న పంచాయతీరాజ్ అధికారులు ఒక చినుకు పడితే చిత్తడవుతున్న బెజ్జోర్ గ్రామంలోని రాయుడి కాలనీ రోడ్ల పరిస్థితి బాధాకరంగా మారింది. గత పదేళ్లుగా ఈ కాలనీలో పక్కా రోడ్డు అనేది కలగా మారింది. కాలనీ అడవి మాదిరిగా ఉండగా, రోడ్లు మురికి బాటలుగా తయారయ్యాయి. ప్రతి వేసవికాలంలో గ్రామస్తులు తమ సొంత ఖర్చుతో మొరం వేసుకొని రోడ్లను వాడుకొంటున్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రీయ నాయకుల కోరిక మేరకు కొద్ది చోట్ల సీసీ రోడ్లు వేశారు. కానీ అవి కూడా పార్టీ నేతలు, వారికిష్టమైన వారికి మాత్రమే లభించాయి. అవసరమైన ప్రాంతాలను విస్మరించి, బంధువుల కొత్త ఇండ్లు కట్టుకున్న వారికే ప్రాధాన్యం ఇవ్వడం జరిగింది కాలనీ వాసుల్లో ఆవేదనకు దారితీస్తోంది. బీదవారికి మాత్రం కనీస సదుపాయాలు అందకపోవడం గమనార్హం. సర్పంచ్ హయంలో ఎన్నోసార్లు చెప్పిన పట్టించుకునే పాపాన పోలేదు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కాలనీవాసులపై దయ చూపించి రోడ్డు వెయ్యాలని కోరుతున్నాం ఇటీవల కాలంలో సీసీ రోడ్లు వేస్తామంటూ పాత మొరంరోడ్లను బ్లేడ్‌తో తిప్పించి ధ్వంసం చేశారు. అయితే ఆపై పనులు ఆపేసి, ఇలా వదిలేయడంతో ఇప్పుడు వర్షం పడితే రోడ్లు పూర్తిగా బురదగా మారి, రాకపోకలకు అడ్డంకిగా మారాయి. కాలనీ పైన తాసిల్దార్ గారు మరియు ఎంపీడీవో గారు విచారణ జరిపి పంచాయతీ రాజ్ వాళ్ళని సమీక్ష గారికి మా బాధ తీరేలాగా చూడాలని ఎంపీడీవో మరియు తాసిల్దార్ గారికి మా ఒక్క విన్నపం ఈ పరిస్థితిని చూసిన కాలనీ ప్రజలు బాధపడుతున్నారు. “ఏ ప్రభుత్వం అయినా సమానత్వంతో అభివృద్ధి చేయాలి. కనీసం బురద తొలగించి, సీసీ రోడ్ల పనులను వెంటనే ప్రారంభించాలి” అని కాలనీ వాసులు అధికారుల్ని కోరుతున్నారు. మా కాలునికి రోడ్డు వేస్తే మేము అధికారులని రుణపడి ఉంటామని కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు

# ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన ఎంపీడీవో



**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మే 29 (అఖండ భూమి న్యూస్):** భీమ్ గల్ మండలం ముచుకూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసి ఇంద్రమ్మ పత్రాలు మంజూరు అయినా లబ్ధిదారులకు అందజేయడం జరిగింది ఇంటి నిర్మాణానికి మార్కౌట్ వేసి లబ్ధిదారులకు దాని యొక్క మోడల్ చూపించడం జరిగింది భీంగల్ మండల్ చేంగల్ గ్రామంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవడానికి భూమి పూజ చేసి ఇంద్రమ్మ పత్రాలు అందజేయడం జరిగింది పనులు వేగవంతంగా చేయాలని ఎంపీడీవో ఆదేశాలు ఇవ్వడం జరిగింది వచ్చేది వర్షాకాలం లబ్ధిదారులు గమనించి పనులు తొందరగా చేసుకోవాలని ఎంపీడీవో గారు చెప్పడం జరిగింది ఇండ్లకు సంబంధించి ఇసుక ప్రభుత్వం డబ్బులు తీసుకోకుంటనే ఫ్రీగా అందజేస్తుంది అని భీంగల్ తహసిల్దార్ ప్రజలకు తెలియపరిచారు లబ్ధిదారులు యొక్క విషయం గుర్తుపెట్టుకోవాలి ఇందిరమ్మ ఇల్లు వచ్చిన లబ్ధిదారులు ప్రభుత్వానికి మరియు ముఖ్యమంత్రి గారికి రుణపడి ఉంటామని చెప్పుకు వచ్చారు ఈ కార్యక్రమంలో అధికారులు లబ్ధిదారులు ఇంద్రమ్మ కమిటీ గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది

# రాజీవ్ యువ వికాస్ పథకంపై ఎంపీడీవో సమావేశం



**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మే 29 (అఖండ భూమి న్యూస్):** రాజీవ్ యువ వికాసం పథకం పై ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం జరపడం జరిగింది ఎంపీడీవో అధికారులతో మాట్లాడుతూ వచ్చిన దరఖాస్తులు తొందరగా వెరిఫికేషన్ చేయాలని ఆదేశించారు మరియు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేపించాలని అధికారులని ఆదేశించారు సమీక్షా సమావేశం ఎంపీడీవో కార్యాలయంలో జరిగింది ఈ కార్యక్రమంలో అధికారులు హాజరయ్యారు

# అమ్మమ్మ ఇంటికి వచ్చి.. అనంత లోకాలకు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 29 (అఖండ భూమి న్యూస్):** సెలవుల్లో అమ్మమ్మ వాళ్ల ఇంటికి వచ్చిన బాలుడు నీటి గుంటలో పడి మృత్యువాత పడ్డాడు. కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం కొత్తపల్లి గ్రామంలో బుధవారం జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ జిల్లా రామాయంపేటకు చెందిన సందీప్- శ్రీలత రెండో కుమారుడు యశ్వంత్(4) రెండు రోజుల క్రితం అమ్మమ్మతో కలిసి వాళ్ళ గ్రామమైన కొత్తపల్లికి వచ్చారు. అయితే బుధవారం ఆడుకుంటూ వెళ్లిన యశ్వంత్ ఇంటివద్ద ఉన్న నీటి కుంటలో పడ్డాడు. స్థానికులు గమనించేసరికే యశ్వంత్ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు హుటాహుటిన కొత్తపల్లికి చేరుకుని విగతజీవిగా ఉన్న కొడుకుని చూసి కన్నీరుమున్నీరయ్యారు. ఈ ఘటన గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# కామారెడ్డి జిల్లాలో డీజీపీ పర్యటన



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 29 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి రాష్ట్ర డీజీపీ జితేందర్ గురువారం కామారెడ్డి జిల్లాలో పర్యటించారు. జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని పరిశీలించారు. జిల్లా పర్యటనకు డీజీపీకి ఎస్పీ రాజేష్ చంద్ర పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. కార్యాలయ ఆవరణలో డీజీపీ మొక్కను నాటి నీరు పోశారు. అనంతరం ఎస్పీ కార్యాలయాన్ని సందర్శించి పలు విషయాలపై చర్చించారు. వివిధ కేసుల విషయాలు, భద్రత అంశాలపై అధికారులతో సమీక్షిస్తున్నారు. డీజీపీ వెంట మల్టీ జోన్%-%1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి ఉన్నారు. అంతకు ముందు నిజామాబాద్ సీపీ సాయిచైతన్య డీజీపీని మర్యాదపూర్వకంగా కలిశారు.

# యోగాతో మానసిక ప్రశాంతత

## నగరపాలక మేనేజర్ యన్.చిన్నరాముడు




**కర్నూలు కార్పొరేషన్ మే 29 (అఖండ భూమి న్యూస్):** యోగాతో మానసిక ప్రశాంతత లభిస్తుందని నగరపాలక సంస్థ మేనేజర్ చిన్న రాముడు అన్నారు. గురువారం ఖానా-ఖజానా వద్ద స్ట్రీట్ యోగా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ.. యోగాతో మానసిక ప్రశాంతతో పాటు ఆరోగ్యం సిద్ధిస్తుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ యోగాను తమ జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఆయుష్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాసరావు, రాష్ట్ర యోగ సంఘం కార్యదర్శి అవినాష్ శెట్టి, కోచ్లు అక్షర, మునిస్వామి, జిల్లా యోగ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ రవి కుమార్‌లు పాల్గొన్నారు.

# కేంద్ర 'గణన' ఓ ఎత్తుగడ



కులగణనకు కేంద్రప్రభుత్వం ఆమోదం తెలపడంతో ఇది రాహుల్‌గాంధీ సాధించిన విజయమని కాంగ్రెస్ నాయకులు సంబురపడుతున్నారు. కానీ, ప్రధాని ఎత్తుగడలను పరిశీలిస్తే అసలు విషయం బోధపడుతుంది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కులగణనపైనే ప్రధానంగా ప్రచారం సాగింది. కులగణన జరపాలని కాంగ్రెస్ డిమాండ్ చేయగా.. కులం పేరుతో విడదీయడానికి ప్రయత్నిస్తున్నారని, విడిపోతే చెడిపోతామని కులగణనకు వ్యతిరేకంగా ప్రధాని మోదీ బలంగా గళం వినిపించారు. తీరా చూస్తే మహారాష్ట్రలో బీజేపీ కూటమి భారీ విజయం సాధించింది. బీజేపీ మొదటినుంచి కులగణనను వ్యతిరేకిస్తూ వచ్చింది. 'హిందువులం బంధువులం' అనే ఆర్ఎస్ఎస్ నినాదం పైకి వినిపించకపోయినా.. కాంగ్రెస్, ఇతర పక్షాలు కులగణన అంశాన్ని తెరపైకి తెచ్చిన ప్రతీసారి విడిపోతే చెడిపోతామని బీజేపీ చెబుతూ వస్తున్నది. అలాంటి బీజేపీ ప్రభుత్వం హఠాత్తుగా ఈసారి జనాభా లెక్కల్లో కులగణన కూడా చేపట్టనున్నట్టు ప్రకటించడం గమనార్హం. ఈ మేరకు ఏప్రిల్ 30న జరిగిన క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. మన దేశంలో తొలుత బీహార్‌లో కులగణన జరిగింది. తర్వాత తెలంగాణ, కర్ణాటకలో నిర్వహించారు. కర్ణాటకతోపాటు తెలంగాణలో కులగణన తప్పులతడకగా ఉందని విమర్శలు వచ్చాయి. తమ కులం జనాభాను తగ్గించారని కొన్ని సామాజికవర్గాలు ఆరోపణలు చేశాయి. అధికార పార్టీ నాయకులు సైతం కులాల లెక్కలు సరిగ్గా లేవని విమర్శించారు. ఆయా రాష్ట్రాల్లో జరిగిన కులగణన రాజకీయంగా ఉపయోగపడవచ్చేమో కానీ, అవి చట్టబద్ధం కావు. జనాభా లెక్కల సేకరణ అంశం కేంద్రం పరిధిలోనిది కావడమే అందుకు కారణం. ఆ విషయం తెలిసినా రాజకీయ కారణాలతో కొన్ని రాష్ట్రాలు కులాల లెక్కలు తీస్తూనే ఉన్నాయి. కులగణన చేపట్టాలని భారత్ జోడో యాత్ర సమయంలో రాహుల్‌గాంధీ డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ఇది రాహుల్ విజయమని కాంగ్రెస్ నాయకుల ప్రచారం. ఇది సమాజ్‌వాదీ పార్టీ విజయమనేది అఖిలేష్ యాదవ్ అభిప్రాయం. ఇది మన విజయమని బీహార్ పాలకుల వాదన. జనతా దళ్, లోక్ జనశక్తి, ఎన్సీపీ, డీఎంకే పార్టీలు తమ విజయమని చెప్పుకోగా, బీజేపీ మిత్రపక్షాలు జేడీయూ, ఎల్‌జేపీ (రాం విలాస్ పాశ్వాన్) పార్టీలు తమ విజయమని ప్రకటిస్తున్నాయి. కులగణన డిమాండ్ చేయడమంటే దేశ ద్రోహమేనని, దేశాన్ని కులం పేరుతో విభజించే ప్రయత్నమని మొన్నటివరకు విమర్శించిన బీజేపీ సైతం ఇది మోదీ సామాజిక విప్లవమని గొప్పగా చెప్తున్నది. ఈ విజయం ఎవరిదనే విషయాన్ని పక్కనపెడితే ఇప్పటి వరకు స్వతంత్ర భారతంలో కులగణన చేయలేదనేది వాస్తవం. కులగణన వల్ల దేశంలో ఏ సామాజికవర్గం వారు ఎంత మంది ఉన్నారనే విషయం తేటతెల్లమవుతుంది. తద్వారా సామాజిక, రాజకీయరంగాల్లో ఆయా కులాలకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం వద్ద లెక్కలు అందుబాటులో ఉంటాయి. అయితే, కులగణన తమ విజయమని కాంగ్రెస్ చెప్పుకొంటే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఐదు దశాబ్దాల పాటు అధికారంలో ఉన్నా సామాజిక న్యాయం కోసం కులగణన చేయాలనే ఆలోచన రానందుకు కూడా కాంగ్రెస్ బాధ్యత వహించాలి. కులగణనను అంత తీవ్రంగా వ్యతిరేకించి, చివరకు బీజేపీ నాయకులూ ఊహించని, ఆశించని విధంగా ఎలాంటి ముందస్తు ప్రచారం లేకుండా హఠాత్తుగా మోదీ ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.దీనివల్ల తాత్కాలికంగా రాహుల్‌గాంధీకి క్రెడిట్ రావచ్చు. కానీ, కాంగ్రెస్ ముక్త్ భారత్ కోరుకునే మోదీ ఆ పార్టీకి ఉపయోగపడే నిర్ణయం తీసుకుంటారా? ఇక్కడే అసలు మతలబు ఉంది. ప్రస్తుతం కాంగ్రెస్ చేతిలో ఉన్న ఏకైక ఆయుధం కులగణన. మైనారిటీ మంత్రం కూడా కాంగ్రెస్‌ను గట్టెక్కించలేకపోతున్నది. కాంగ్రెస్ ప్రస్తుతం మూడు రాష్ట్రాల్లోనే అధికారంలో ఉంది. తెలంగాణ, కర్ణాటక ప్రభుత్వాలు రెండేండ్లలోపే తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకున్నాయి. తెలంగాణలో పాలన, హామీ ల అమలు చూసి తమను గెలిపించాలని మహారాష్ట్రలో కాంగ్రెస్ విస్తృతంగా ప్రచారం చేసింది. కానీ, బీజేపీకి ఊహించని మెజారిటీ వచ్చిం ది. ఇలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్‌కు ప్రయోజనం కలిగించే నిర్ణయం మోదీ ఎందుకు తీసుకుంటారు? కాంగ్రెస్ చేతిలో ఉన్న చివరి ఆయుధాన్ని సైతం లాగేసుకోవడానికే మోదీ ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. సాధారణంగా 2025లో జనాభా లెక్కల సేకరణ ప్రారంభం కావాలి. లెక్కల సేకరణ పూర్తయిన తర్వాత అధికారికంగా ప్రకటించడానికి రెండేండ్ల సమయం తీసుకుంటారు. ఇప్పటికే ఈ ఏడాది ప్రథమార్ధం చివరికి వచ్చేశాం. ఇంకా జనాభా లెక్కల సేకరణ మొదలుకాలేదు. అంటే 2029లో జరిగే పార్లమెంట్ ఎన్నికల నాటికి జనాభా లెక్కల సేకరణ పూర్తి చేసి, అధికారికంగా ప్రకటించే అవకాశాలు తక్కువే. కులగణన చేయాలని కేంద్రం నిర్ణయం తీసుకున్నందున ఇకపై కులగణన కోసం కాంగ్రెస్ డిమాండ్ చేయలేదు. ముందుగానే రాహుల్‌ను మోదీ కట్టడి చేసేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉచిత విద్యుత్తు అంశానికి, కులగణన నిర్ణయానికి ఓ సారూప్యత ఉన్నది. 2004 ఎన్నికలకు ముందు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు ఇవ్వాలని డిమాండ్ చేయగా, ఉచిత విద్యుత్తు ఇస్తే కరెంట్ తీగలు బట్టలు ఆరేసుకోవడానికి పనికొస్తాయని అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు విమర్శించారు. ఆ ఎన్నికల్లో ఓడిపోయాక టీడీపీ తొలి సమావేశంలోనే తాము మళ్లీ అధికారంలోకి వస్తే ఉచిత విద్యుత్తు ఇస్తామని చంద్రబాబు ప్రకటించారు. సంస్కరణలవాది అని బాబును ఆకాశానికెత్తిన మీడియా సైతం ఏంటీ ఈ యూటర్న్ అని విమర్శించింది. ఈ హామీ అసలు ఉద్దేశం ఏమిటనేది పార్టీ నేతలకు చంద్రబాబు వివరించారు. 'మనం ఉచిత విద్యుత్తు సాధ్యం కాదని వాదించినంతకాలం అది కాంగ్రెస్‌కు మైలేజీగా మారుతుంది. వచ్చే ఎన్నికల్లో సైతం ఇదే ప్రధాన అంశమైతే మనకు ఇబ్బంది. యూటర్న్ అని మీడియా చెప్పినా ఫర్వాలేదు. మేం కూడా ఉచిత విద్యుత్తు ఇస్తామని ప్రకటిస్తే ఆ అంశం ఎన్నికల్లో ప్రధానాంశం కాకుండాపోతుంది. మనకు కావలసింది అదే' అని చంద్రబాబు పార్టీ నేతలతో చెప్పారు. ఇప్పుడు మోదీ సరిగ్గా అదే చేశారు.

# పొరుగుకు నీటికోట తాళాలు



తలాపున పారుతున్న గోదారిగంగను కొండలెక్కించుకున్నం. సాగునీటికి, తాగునీటికి ధోకా లేకుండా వరుస ఎత్తిపోతలతో నీటికి నడకలు నేర్పినం. నీరు పారింది. తెలంగాణ సాగు బాగుపడింది. నెర్రెలుబారిన నేల దేశానికే అన్నపూర్ణగా ఎదిగింది. ఇదంతా కేసీఆర్ సాధించిన విజయ గాథ. కానీ, ఇప్పుడు మన నీటికోట తాళాలను తెలంగాణ విరోధుల చేతికిస్తున్నారు. గోదారిని చెరబట్టేందుకు పొరుగు సీఎం చంద్రబాబు, దూరాలకు తరలించుకుపోయేందుకు ప్రధాని మోదీ ఎత్తులు వేస్తున్నారు. గోదారిని కొల్లగొట్టి, తెలంగాణను ఎండబెట్టే దారుణానికి ఒడిగడుతున్నారు. చంద్రబాబు పోలవరం రిజర్వాయర్‌ను విస్తరించి బొల్లపల్లి రిజర్వాయర్‌కు అటునుంచి బనకచర్లకు నీటిని మళ్లించేందుకు పావులు కదుపుతున్నారు. 200 టీఎంసీలకుపైగా నీటిని ఎగరేసుకుపోయే పన్నాగమిది. జాతీయ ప్రాజెక్టుగా చెప్పుకొనే పోలవరంలో కేం ద్రం అనుమతి లేకుండానే మార్పులుచేర్పులు చేయాలంటే సాధ్యమా? అంటే ఢిల్లీ మిలాఖతు కూడా ఇందులో ఉందని స్పష్టంగా అర్థమవుతున్నది. దరఖాస్తులు లేవు, అనుమతులూ లేవు. కానీ, పోలవరం-బనకచర్ల లింకుకు కేంద్రం రూ.3 వేల కోట్లు ఇస్తానని చెప్పడమే అందుకు తార్కాణం. చంద్రబాబు అధికారంలోకి రాగానే బనకచర్లను ఎత్తుకోవడం, అదేవిధంగా తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ ఏర్పడిన కొత్తల్లోనే ఇదే అదనుగా గోదావరి-కావేరి అనుసంధానం ప్రతిపాదనను కేంద్రం బయటకు తేవడం కాకతాళీయం ఏమీ కాదు. పోలవరాన్ని పరుగులు పెట్టించడానికి ఏకంగా ప్రధాని రంగంలోకి దిగడం గమనార్హం. గోదారి జలాలు తెలంగాణకు దక్కకుండా ఎగరేసుకుపోయి ఎక్కడెక్కడో జలసంతర్పణ చేస్తామనటం విడ్డూరం. ఏపీ, కేంద్రం ఈ విషయంలో తోడుదొంగల్లా వ్యవహరిస్తున్నాయనేది నూటికి నూరుపాళ్ల వాస్తవం. ఇలా రెండువైపుల నుంచి జరుగుతున్న దాడి వల్ల తెలంగాణ ప్రయోజనాలు గోదారిలో మునిగిపోయే ప్రమాదం స్పష్టంగా కనిపిస్తున్నది. ఈ జలదోపిడీకి సీఎం రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రెండింతలుగా వంతపాడుతున్నది. ఒకటి, తెలంగాణ గోదారి జలాల హక్కులను కాపాడటంలో నిర్లిప్తంగా ఉండిపోవడం. రెండు, తెలంగాణ గోదారి జలాలు గరిష్ఠంగా వినియోగించుకునేందుకు మహత్తరమైన వ్యవస్థను కలిగిన కాళేశ్వరాన్ని కేవలం మేడిగడ్డలోని ఒక్క పిల్లర్ కుంగిపోయిందనే సాకుతో కాటగలపడం. మన ప్రాజెక్టులను మనమే నిర్వీర్యం చేసుకొని పొరుగువారి, ఇంకా అవతల ఉన్నవారి ప్రాజెక్టులు నింపేందుకు నీటిని వదిలేయడం మన కన్నును మనమే పొడుచుకోవడం తప్ప మరొకటి కాదు. పొరుగు రాష్ట్రం, కేంద్రం అడుగడుగునా కాళ్లల్లో కట్టెలు పెట్టినా తెలంగాణ నీటిహక్కును కాపాడేందుకు కేసీఆర్ తెగించి కొట్లాడారు. కాళేశ్వరం వంటి అద్భుతమైన, అద్వితీయమైన ప్రాజెక్టును కట్టారు. కానీ, ఇప్పుడు అదంతా గోదారిలో కలిపి పొరుగు జలదోపిడీకి గేట్లు ఎత్తేందుకు సిద్ధమయ్యారు కాంగ్రెస్ పాలకులు. పైనుంచి మహారాష్ట్ర ప్రాజెక్టుల వల్ల గోదారి నీళ్లు మనకు ఎటూరావు. దిగువన వస్తాయన్న చోట కట్టిన ప్రాజెక్టును చేజేతులా చంపి పొరుగువారికి తోడుపడాలని తహతహలాడుతున్నారు. మరి తెలంగాణ ప్రజానీకం, ముఖ్యంగా రైతాంగం ఏం కావాలి? అనేది ప్రశ్న.

### జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల

# గడువు మరో మూడు నెలల పొడిగింపు

**విజయవాడ మే 29 (అఖండ భూమి న్యూస్):** జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు మరో మూడు నెలల పొడిగింపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని మరో మూడు నెలలు పాటు జూన్ 1, 2025 నుండి ఆగష్టు 31, 2025 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గానీ ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపు ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు శ్రీ హిమాన్షు శుక్ల గురువారం ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం మే 31 నాటికి అక్రిడిటేషన్ కార్డులు పనిచేస్తున్న పాత్రికేయులకు మాత్రమే మరో మూడు నెలలు జూన్ 1, 2025 నుండి ఆగష్టు 31, 2025 వరకు ఈ పొడిగింపు సౌకర్యం వర్తిస్తుందని ఆ ప్రకటనలో సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు శ్రీ హిమాన్షు శుక్ల తెలియజేశారు.

# డ్రోన్స్ సాంకేతికతను పెద్ద ఎత్తున వినియోగించుకోండి









జిల్లా స్థూల దేశీయోత్పత్తి పెంచేలా చూడాలి

జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి మే 29 (అఖండ భూమి న్యూస్):** వ్యవసాయానికి సాంకేతికతను జోడిస్తూ మంచి దిగుబడి ఫలాలు సాధించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి రైతులకు సూచించారు. గురువారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో నిర్వహించిన వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ వ్యవసాయానికి సాంకేతికతను జోడిస్తూ సకాలంలో పంటకు అవసరమైన రసాయనాలు అందజేయడానికి డ్రోన్స్ ఎంతగానో ఉపయోగపడతాయని వాటిని రైతులు పెద్ద ఎత్తున వ్యవసాయానికి వినియోగించుకోవాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 40 రైతు గ్రూపులకు డ్రోన్స్ అందివ్వడం జరిగిందన్నారు. రైతు ఒక ఎకరా పిచికారీ చేయడానికి 3 నుంచి 4 గంటల సమయం పడితే డ్రోన్స్ ద్వారా ఒక ఎకరాకి కేవలం పది నిమిషాల్లో పిచికారీ పూర్తి చేసే అవకాశం ఉంటుందన్నారు. డ్రోన్స్ కొనుగోలుకు బ్యాంకుల ద్వారా 80 శాతం వరకు రుణాలు అందజేస్తోందన్నారు. డ్రోన్స్ కొనుగోలు చేసిన గ్రూపుకు అవసరమైన శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అదే విధంగా జిల్లాలో రైతు తలసరి ఆదాయాన్ని రూ.2.35 లక్షలకు పెంచేలా జిల్లాలో ఉన్న వనరులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. 2029 నాటికి ప్రతి రైతు తలసరి ఆదాయం మూడు లక్షల వరకు పెంచేలా కూడా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. జిల్లాలో 42 శాతం వ్యవసాయం మీదనే ఆధారపడి ఉందని, అందులో ఎక్కువ శాతం మహానంది మండలం నుండే స్థూల దేశీయోత్పత్తి అధికంగా పెరిగే అవకాశం ఉందన్నారు. మహానంది మండలంలో రైతు తలసరి ఆదాయం రూ.3.60 లక్షల వరకు ఉందని ఆ దిశగా అన్ని మండలాలు అభివృద్ధి చెందాలన్నారు. పంటలకు మోతాదుకు మించి రసాయనాలు, అధిక శాతం నీరు పంటలకు ఇవ్వడం ద్వారా భూసాంద్రత, కార్బన్ కంటెంట్, సూక్ష్మ పోషకాలు తగ్గే అవకాశం ఉందన్నారు. పొలాల్లో ప్రకృతి సేంద్రీయ ఎరువుల వాడకం పెంచాలని కలెక్టర్ రైతులకు వివరించారు. అంతకుముందు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డ్రోన్స్ వినియోగంపై రైతులకు సంపూర్ణ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి నాగరాజు, ఐసిఏఆర్ శాస్త్రవేత్త డా. సూగన్న, కేవీకే శాస్త్రవేత్త రమణయ్య, ఆత్మ పీడి రత్నకుమార్, ఏడిఏ నంద్యాల రాజశేఖర్, తాసిల్దార్, ఎంపీడీవో, సర్పంచ్, ఎమ్పీటిసి, జెడ్పీటిసి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఒంట్లో కొలెస్ట్రాల్ మాయం చేసే బ్లాక్ చాక్లెట్.. మ్యాజిక్ తెలిస్తే





బ్లాక్ చాక్లెట్ తింటే గుండె పనితీరు కూడా మెరుగుపడుతుందని కొంతమంది ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు. కొంతమందిలో బ్లాక్ చాక్లెట్ తినడం వల్ల నొప్పులు కూడా తొలగిపోతాయి. దీనివల్ల శరీరానికి ఎంతో హాయి లభిస్తుంది. కొలెస్ట్రాల్ తగ్గించుకోవాలనుకునే వారు తప్పకుండా బ్లాక్ చాక్లెట్ ను క్రమం తప్పకుండా తీసుకోవాల్సి ఉంటుంది చాక్లెట్స్ అంటే దాదాపు అందరికీ ఇష్టమే.. అయితే, చాక్లెట్స్‌లో డార్క్ చాక్లెట్ తినడం వల్ల కలిగే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతుంటారు. అందుకే చాలా మంది తరచూ డార్క్ చాక్లెట్స్ తింటుంటారు. డార్క్ చాక్లెట్లలో ఉండే కోక్ శరీరానికి చాలా ప్రయోజనాలు కలిగిస్తుంది. ముఖ్యంగా రక్తపోటును తగ్గించడంలో డార్క్ చాక్లెట్లు బాగా ఉపయోగపడతాయి. బ్లాక్ చాక్లెట్లో దీ, జు, ఖ% విటమిన్స్ పుష్కలంగా లభిస్తాయి. ఇవి అనేక రకాల దీర్ఘకాలిక వ్యాధుల నుంచి విముక్తి కలిగిస్తాయి. డార్క్ చాక్లెట్లు ఎండార్ఫిన్ విడుదలను ప్రోత్సహిస్తాయి. ఎండార్ఫిన్ ఒత్తిడి వల్ల దుష్ప్రభావాలను తగ్గించి, ప్రశాంతతను, మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది. డార్క్ చాక్లెట్లలో ఫ్లేవనాయిడ్స్ ఉంటాయి. రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. డార్క్ చాక్లెట్లలో ఉండే ఫ్లేవనాయిడ్స్ మన శరీరానికి చాలా ముఖ్యం. ఇవి రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. హృదయ సంబంధ సమస్యలను తగ్గిస్తాయి. డార్క్ చాక్లెట్లు ఇన్సులెన్స్ రెసిస్టెన్స్‌ను తగ్గించి, మధుమేహాన్ని అదుపులో ఉంచుతాయి. అయితే, బ్లాక్ చాక్లెట్స్ తినటం వల్ల కూడా అంతే ఆరోగ్యం అంటున్నారు నిపుణులు. ముఖ్యంగా బ్లాక్ చాక్లెట్ లో ప్రత్యేకమైన కెఫీన్ ఉంటుంది. ఇది ఎంతగానో శరీరానికి సహాయపడుతుంది. ప్రతిరోజు బ్లాక్ చాక్లెట్ తినడం వల్ల కొలెస్ట్రాల్ పరిమాణాలు కూడా సులభంగా తగ్గిపోతాయి. బ్లాక్ చాక్లెట్‌లో లభించే పొటాషియం గుండెకు కూడా ఎంతో మేలు చేస్తుంది. అంతేకాకుండా దీర్ఘకాలిక వ్యాధులను రాకుండా రక్షిస్తుంది. ముఖ్యంగా శరీరంలోని కొలెస్ట్రాల్ పరిమాణాలు పెరగడం వల్ల ఎదురయ్యే సమస్యల నుంచి కూడా బ్లాక్ చాక్లెట్ రక్షిస్తుంది. బ్లాక్ చాక్లెట్ తింటే గుండె పనితీరు కూడా మెరుగుపడుతుందని కొంతమంది ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు. కొంతమందిలో బ్లాక్ చాక్లెట్ తినడం వల్ల నొప్పులు కూడా తొలగిపోతాయి. దీనివల్ల శరీరానికి ఎంతో హాయి లభిస్తుంది. కొలెస్ట్రాల్ తగ్గించుకోవాలనుకునే వారు తప్పకుండా బ్లాక్ చాక్లెట్ ను క్రమం తప్పకుండా తీసుకోవాల్సి ఉంటుంది.

# పచ్చి క్యారెట్ వర్సెస్ ఉడికించిన క్యారెట్..

# ఏది బెస్ట్? ఇది తెలిస్తే మీ అభిప్రాయం మార్చుకుంటారు

ప్రపంచవ్యాప్తంగా దాదాపు ప్రతి ఇంట్లోనూ క్యారెట్‌లు నిత్యం వాడుకలో ఉండే ఒక కూరగాయ. రుచికి రుచి, ఆరోగ్యానికి ఆరోగ్యం అందించే క్యారెట్‌లను పచ్చిగా తింటే ఎక్కువ లాభమా, లేదా వండినవి తింటే ఎక్కువ ప్రయోజనమా అనే చర్చ తాజాగా మొదలైంది. జిమ్ ట్రైనర్ రాల్విన్ డిసౌజా చేసిన ఒక వైరల్ వీడియో ఈ సంభాషణకు తెర లేపింది. క్యారెట్‌లోని కీలక పోషకాలను శరీరం ఎలా గ్రహిస్తుంది? పచ్చివి, వండినవి రెండింటిలో ఏది ఉత్తమం? వంటి అంశాలపై ఇప్పుడు లోతుగా పరిశీలిద్దాం. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఇంట్లోనూ క్యారెట్‌లు ఒక ప్రధాన ఆహార పదార్థం. అవి రుచిని, పోషకాలను అందిస్తాయి. పచ్చిగా తిన్నా, వండినా అవి పోషకమైనవే. అయితే, క్యారెట్‌ల ఆరోగ్య ప్రయోజనాలను పూర్తిగా పొందడానికి వాటిని ఎలా తినాలి? పచ్చి క్యారెట్‌లు ఆరోగ్యకరమా, వండినవి ఆరోగ్యకరమా అనే అంశంపై జిమ్ ట్రైనర్ రాల్విన్ డిసౌజా విడుదల చేసిన కొత్త వీడియో ఒక ఆసక్తికరమైన చర్చను లేవనెత్తింది.

### పచ్చిదా.. వండినదా.. ఏది తినాలి?

క్యారెట్‌లలో బీటా-కెరోటిన్ ఉంటుంది, ఇది శరీరంలో విటమిన్ ఎ గా మారుతుంది. విటమిన్ ఎ కళ్ళకు, రోగనిరోధక వ్యవస్థకు, చర్మానికి ముఖ్యమైన పోషకం. అయితే, డిసౌజా గుర్తుచేసినట్లుగా, మీరు పచ్చి క్యారెట్‌లను తిన్నప్పుడు, మీ శరీరం కేవలం 3 నుండి 4 శాతం బీటా-కెరోటిన్‌ను మాత్రమే గ్రహిస్తుంది. అయితే, క్యారెట్‌లను వండటం వల్ల బీటా-కెరోటిన్ శోషణ దాదాపు 40 శాతం వరకు పెరుగుతుంది. అంటే, క్యారెట్‌లను ఆవిరి పట్టడం, ఉడికించడం లేదా పాన్-ఫ్రై చేయడం ద్వారా వాటిని మరింత ఆరోగ్యకరంగా మార్చవచ్చు. విటమిన్ ఎ కొవ్వులో కరిగేది కాబట్టి, అది శరీరానికి సులభంగా అందడానికి వండిన క్యారెట్‌లకు కొద్దిగా నెయ్యి లేదా నూనెను జోడించమని కూడా ఆయన సిఫార్సు చేస్తున్నారు.

### క్యారెట్ వివాదంపై నెటిజన్ల స్పందన

ఈ చర్చ ఇప్పుడు సోషల్ మీడియాకు విస్తరించింది, చాలా మంది తమ అభిప్రాయాలను పచ్చి క్యారెట్‌లు లేదా వండిన క్యారెట్‌లను తినే ఉత్తమ పద్ధతిపై పోస్ట్ చేస్తున్నారు. కొందరు వినియోగదారులు పచ్చి క్యారెట్‌లను క్రంచీగా, రుచికరమైన స్నాక్‌గా ఇష్టపడుతున్నామని పేర్కొన్నారు. మరికొందరు క్లాసిక్ వంటకాలైన సబ్జీలు, ఖిచిడి వంటి వాటిలో వండిన క్యారెట్‌లను ప్రధానంగా ఉపయోగిస్తారని ఎత్తి చూపారు. ఒక వినియోగదారుడు అయితే, ఇది 'గాజర్ కా హల్వా'ను ఆస్వాదించడానికి మరో సాకు అని సరదాగా వ్యాఖ్యానించారు.

### పచ్చి క్యారెట్‌లు లేదా వండినవి ఏవి తినాలి?

పచ్చివి, వండిన క్యారెట్‌లకు వాటికవే ప్రయోజనాలు ఉన్నాయి.



పచ్చి క్యారెట్‌లలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది, ఇది కడుపు నిండిన అనుభూతిని ఎక్కువసేపు కలిగిస్తుంది జీర్ణక్రియ ఆరోగ్యానికి తోడ్పడుతుంది. దీనికి విరుద్ధంగా, క్యారెట్‌లను వండటం వల్ల పోషకాల శోషణ పెరగవచ్చు మరియు ఆహార విషయాన్ని తగ్గించవచ్చు. పోషకాహార నిపుణులు క్యారెట్‌లను ఆవిరి పట్టాలని లేదా సగం ఉడికించాలని, వాటి పోషక విలువలు అలాగే ఉండేలా అతిగా ఉడికించకూడదని సిఫార్సు చేస్తున్నారు. చివరికి, క్యారెట్‌లను తినడానికి ఉత్తమ పద్ధతి వ్యక్తిగత అభిరుచి పోషకాహార అవసరాలపై ఆధారపడి ఉంటుంది. మీరు వాటిని పచ్చిగా ఇష్టపడినా లేదా వండినవి ఇష్టపడినా, మీ ఆహారంలో క్యారెట్‌లను చేర్చడం మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఒక అద్భుతమైన పద్ధతి.

# పాస్తా వేడిగా కాదు.. ఫ్రిజ్‌లో ఉంచి 6-7 గంటల తర్వాత తిన్నారంటే..! నమ్మలేని లాభాలు





పాస్తా అనేది కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండే ఆహారం. దీనిని పిండి, వెన్న, జున్నుతో తయారు చేస్తారు. బరువు తగ్గే వారికి, మధుమేహ వ్యాధిగ్రస్తులకు దీనిని తీసుకోకపోవడమే మంచిది. నిజానికి పాస్తా ఆరోగ్యానికి మంచిదా? కాదా? ఇది ఆరోగ్యానికి ఎలా ఉపయోగపడుతుంది? పాస్తాను వేడిగా కాకుండా చల్లగా తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి? మనకు తెలియదుగానీ.. కొన్ని ఆహారాలు శరీరంపై ప్రతికూల ప్రభావాలను చూపుతాయి. కానీ రోజువారీ జీవనంలో అన్నింటినీ కలిపేసి భోజనంలో వినియోగిస్తుంటాం. అందుకే ప్రతిరోజూ అల్పాహారం నుండి రాత్రి భోజనం వరకు ప్రతిదీ జాగ్రత్త తీసుకోవాలి. బెంగళూరు లాంటి నగరాల్లో అల్పాహారంగా పాస్తా తినడం సాధారణం. ఎందుకంటే ఉదయం జాబ్‌కి వెళ్లడం, పిల్లలను త్వరగా పాఠశాలకు పంపడం వంటి పనుల నుంచి టైమ్ సేవ్ చేయడానికి తక్షణ స్నాక్‌గా కూడా ఇది పని చేస్తుంది. పాస్తా అనేది కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండే ఆహారం. దీనిని పిండి, వెన్న, జున్నుతో తయారు చేస్తారు. బరువు తగ్గే వారికి, మధుమేహ వ్యాధిగ్రస్తులకు దీనిని తీసుకోకపోవడమే మంచిది. నిజానికి పాస్తా ఆరోగ్యానికి మంచిదా? కాదా? ఇది ఆరోగ్యానికి ఎలా ఉపయోగపడుతుంది? పాస్తాను వేడిగా కాకుండా చల్లగా తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి? వంటి వివరాలు నిపుణుల మాటల్లో మీకోసం.. పాస్తాలోని గ్లైసెమిక్ కంటెంట్ డయాబెటిస్, బరువు పెరిగే ప్రమాదాన్ని పెంచుతుంది. కానీ మీరు దీనిని ఉడికించి, చల్లబడిన తర్వాత రిఫ్రిజిరేటర్‌లో ఉంచి ఆ తర్వాత తీసుకుంటే మాత్రం ఆరోగ్యంపై దీని ప్రభావం అంతగా ఉండదు. పాస్తాను ఉడికించి కనీసం 7-8 గంటలు చల్లబరచడం వల్ల అది చాలా ఆరోగ్యకరమైనదిగా మారుతుది. మొత్తం ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. మంచిది. పాస్తాను కనీసం 7-8 గంటలు చల్లబరచడం ద్వారా, దానిలోని రెసిస్టెంట్ స్టార్చ్ జీర్ణం కావడం సులభం అవుతుంది. వంటకం మొత్తం కేలరీల సంఖ్యను 30-50% తగ్గిస్తుంది. ఇది ఫైబర్ కంటెంట్‌ను కూడా పెంచుతుంది. ఇది డయాబెటిస్‌తో బాధపడేవారికి, బరువు తగ్గడానికి మంచిదని నిపుణులు అంటున్నారు. ఇది చిన్న ప్రేగులలో పిండి పదార్థం చక్కెరగా విచ్ఛిన్నం కాకుండా నిరోధిస్తుంది. దీంతో ఇది నేరుగా పెద్ద ప్రేగులోకి కదులుతుంది. ఇది పేగులోని మంచి బ్యాక్టీరియాను షార్ట్-చైన్ ఫ్యాటీ యాసిడ్స్ (%బాజఖీూ%) ఉత్పత్తి చేయడానికి మరింత ప్రేరేపిస్తుంది. ఇది మొత్తం ప్రేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది వాపును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. ఉడికించిన పాస్తాను చల్లబరిచి తీసుకోవడం వల్ల తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటుంది. దీని వలన ఇందులో ఉండే కార్బోహైడ్రేట్లు సులభంగా జీర్ణమవుతాయి. భోజనం తర్వాత రక్తంలో గ్లూకోజ్ స్థాయిలపై ప్రభావాన్ని తగ్గిస్తుంది. ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరిచి, బయోటిక్‌గా పనిచేస్తుంది. అంతేకాకుండా ఇది ఊబకాయం, జీవక్రియ సిండ్రోమ్, గట్ ఆరోగ్యాన్ని నివారించడంలోనూ సహాయపడుతుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559